RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో
అనుభవం ఉన్న వారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫోటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తగల వారు వెంటనే సంప్రదించండి
మిగితా వివరాల కోసం
9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :202 | బుధవారం నవంబర్ 18, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 8 | వెల-5

సమ్మక్క సాగర్‌కు ఎన్‌వోసీ ఇవ్వండి..

ఛత్తీస్‌గఢ్ సీఎంను కోరిన రేవంత్

ఛత్తీస్‌గఢ్ సీఎంతో రేవంత్‌రెడ్డి భేటీ.

సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఎన్‌వోసీ కోరిన సీఎం.

ఎల్‌నినోతో తెలంగాణలో నీటి అవసరాలు పెరుగుతాయని వివరణ.

బ్యారేజీలో నీటి నిల్వకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి.

మిగిలిన అనుమతులకు సహకరించాలని కోరారు.

సానుకూలంగా స్పందించిన ఛత్తీస్‌గఢ్ సీఎం.

రాయ్‌పూర్: ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. సమ్మక్క సాగర్ ప్రాజెక్ట్‌కు ఎన్‌వోసీ ఇవ్వాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ ఆయనను కోరారు. ఎల్‌నినోతో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకాశం ఉందని వివరించారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన మిగిలిన అనుమతులకు సహకరించాలని కోరారు. దీనిపై ఛత్తీస్‌గఢ్ సీఎం సానుకూలంగా స్పందించారు.



2లో

భారత్‌లో అమెజాన్ 65వేల కోట్ల పెట్టుబడి



2లో

సోనియాగాంధీ ఆత్మకథలో

తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదు?: కేటీఆర్

సోనియా ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావనేదని ప్రశ్న.
ప్రజల పోరాటంతోనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు.
తెలంగాణ ఉద్యమ చరిత్రను కాంగ్రెస్ చెరపలేదు.
కరవులో మూసీ సుందరీకరణ అవసరమా? అని ప్రశ్న.
కాళేశ్వరం మూడేళ్లలో పూర్తి చేసిన ఘనత కేసీఆర్‌దే.



2లో

ఎల్‌నినో, వరుస తుపాన్లతో తీవ్ర నష్టాలు..

రాష్ట్రానికి సాయం చేయండి: చంద్రబాబు



2లో

కేంద్రం నుంచి ఏపీకి అందాల్సిన ఆర్థిక సాయం.. రాయలసీమ అభివృద్ధికి కీలకమైన హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు.. ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో కీలక చర్చలు జరిపారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

అభివృద్ధిలో భాగస్వాములు కండి



2లో



కాంగ్రెస్ నయవంచనను ప్రజలు గుర్తించారు

- కాంగ్రెస్ మ్యానిఫెస్టో హామీలు అమలు కాలేదు.
- అభయ హస్తం.. శూన్య హస్తంగా మారింది.
- ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పించలేదు.
- 38 క్యాబినెట్ సమావేశాలైనా హామీలు నెరవేర్చలేదు.

హైదరాబాద్: కాంగ్రెస్ మ్యానిఫెస్టో, ఆ పార్టీ నయవంచనకు మూడేళ్లు పూర్తయిందని బీఆర్ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు (ఝతీఅంష్ట్ర ఝశీ) విమర్శించారు. మూడేళ్లు గడిచినా ప్రజలకు ఇచ్చిన హామీలకు దిక్కులేదని.. అమలు ఊసేలేదని ఆక్షేపించారు. అభయ హస్తం, శూన్య హస్తం అయిందన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

2లో

'అక్వాన్' తుపానుపై

సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్



అమరావతి: 'అక్వాన్' తుపాను పై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. తుపాను గమనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. తుపాను గంటకు 3.కి.మీ వేగంతో కదులుతోందని.. ఈ సాయంత్రానికి తీవ్రతపై మరింత స్పష్టత వస్తుందని ఆర్టీజీఎస్ అధికారులు తెలిపారు. విపత్తులు వచ్చాయని భయపడాల్సిన పనిలేదని.. వాటి ప్రభావం ప్రజలపై పడకుండా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. తుపాను ప్రభావిత ప్రాంతాలకు వాతావరణ హెచ్చరికలు పంపాలన్నారు. తమను ఆదుకోవడానికి ప్రభుత్వం, అధికారులు ఉన్నారనే భరోసా కల్పించాలన్నారు.

2లో

మరమ్మతులు చేస్తుండగా

గ్యాస్ బ్లోఅవుట్ జరిగింది: ఓఎన్‌జీసీ



మామిడికుదురు: కోనసీమ జిల్లా మామిడికుదురు మండలం గెద్దాడ సమీపంలో గ్యాస్ బ్లోఅవుట్ ఘటనపై ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ఓఎన్‌జీసీ) ప్రకటన విడుదల చేసింది. గ్యాస్ బావి వద్ద ఇవాళ ఉదయం సుమారు 5 గంటల సమయంలో గ్యాస్ లీకైనట్లు సమాచారం అందిన వెంటనే.. అవసరమైన చర్యలను చేపట్టినట్లు తెలిపింది.

2లో

కర్రెగుట్టల్లో మావోయిస్టుల భారీ డంప్ గుర్తింపు



2లో

- కర్రెగుట్టల్లో మావోయిస్టుల భారీ డంప్ గుర్తింపు.
- 300కు పైగా బీజీఎల్ గ్రనేడ్ లాంచర్లు స్వాధీనం.
- గ్రేహౌండ్స్‌తో కలిసి పోలీసుల కూంబింగ్.

చర్ల: ఛత్తీస్‌గఢ్, తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల్లో మావోయిస్టులకు సంబంధించిన భారీ డంప్ లభ్యమైంది. బీజాపూర్ జిల్లా పూజారి కాంకేర్ వద్ద కర్రెగుట్టల్లో తెలంగాణ పోలీసులు దీనిని స్వాధీనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల నుంచి గ్రేహౌండ్స్ బలగాలతో పోలీసులు అటవీ ప్రాంతంలోకి వెళ్లారు. స్వాధీనం చేసుకున్న డంప్‌లో 300కు పైగా బ్యారెల్ గ్రనేడ్ లాంచర్లు (బీజీఎల్) ఉన్నాయి. చర్ల పోలీస్‌స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు మాట్లాడారు. తెలంగాణ పోలీసులు ఇంత పెద్ద ఎత్తున బీజీఎల్స్ స్వాధీనం చేసుకోవడం ఇదే తొలిసారన్నారు. మీడియా సమావేశంలో డీఎస్పీ అరుణ్‌కుమార్, సీఐ రాజువర్మ, సీఆర్పీఎఫ్ 141 ఏసీ విక్రమ్ రంజన్, ఎస్సై నర్సిరెడ్డి పాల్గొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 18, 2026

సంపాదకీయం

పనిచూపని భారతం.. నిందా?.. నిజమా?

2047.. దీని గురించి ఎక్కువగా చెప్పుకోవాల్సిన అవసరం లేదు. ఆ సంవత్సరం మనకు నిజంగా ఘనమైనదే! ఆనాటికి భారత్ అన్నిరకాలుగా వికసించి, వైభవోపేతంగా మారుతుందని విపరీతంగా ప్రచారం జరుగుతోంది. ఒక సమున్నత లక్ష్యాన్ని సాధించాలంటే దాన్ని ప్రచారం చేయటమూ, ప్రజలను ఆ దిశగా ప్రేరేపించటమూ అన్ని చోట్లా కనపడేదే. దీనికి మన దేశం ఏ రకంగానూ మినహాయింపుకాదు. 2047 నాటికి మనకు స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు అవుతుంది. అన్ని ఆధునిక నాగరికతల్లో వందేళ్లను మైలురాయిగా పెట్టుకుని లక్ష్యాలను ఏర్పరచుకోవటమూ, సాఫల్యవైఫల్యాలను సమీక్షించుకోవటమూ సహజంగానే జరుగుతుంది. వైఫల్యాలను అంగీకరించకపోతే ఆశించిన సాఫల్యాలను పొందలేం. వాటి కోసం సరైన చర్యలనూ తీసుకోలేం. వికసిత భారత్‌లో ఎన్ని పెద్ద లక్ష్యాలైనా ఉండొచ్చు. కానీ ప్రజల దృష్టి నుంచి చూస్తే పనిచేయగలిగిన సామర్థ్యం ఉన్న వారికి పని కల్పించి, గౌరవప్రదమైన జీవితాన్ని అందించటమే అసలైన లక్ష్యంగా ఉండాలి. ఆ దిశగా మన అడుగులు పడుతున్నాయా? లేవా అన్నదే చూడాలి. అలా చూస్తే పరిస్థితులు అంత ఆశాజనకంగా కనిపించటం లేదు. 1960ల తర్వాత ప్రగతిపథంలోకి దూసుకువెళ్లిన హాంగ్‌కాంగ్, సింగపూర్, దక్షిణకొరియా, తైవాన్‌లతో పోల్చితే ఉపాధికల్పనలో భారత్ ఎంతో వెనుకబడి ఉంటుంది. ఆ చిన్న దేశాలతో.. ఎంతో అధిక జనాభాను కలిగి, ఎన్నో వైవిధ్యాలకు నిలయమై, ప్రజాస్వామ్య రాజకీయ వ్యవస్థ అమలయ్యే భారత్‌ను పోల్చి చూడటం సమంజసం కాదనే అనుకుందాం. అందులో సహేతుకతనూ ఒకపట్టాన కాదనలేం. మరి ఏ దేశంతో పోల్చిచూసుకోవాలన్న ప్రశ్న మనకు తలెత్తుతుంది. అసలు అభివృద్ధి అంటేనే పోల్చిచూసుకోవటం కదా! దాన్నే మన పాలకులు నిత్యం జపిస్తున్నారు కదా! దేశీయస్థూల ఉత్పత్తి (జీడీపీ) వృద్ధి రేటులో మనం అందరికంటే ముందుంటున్నాం.. విదేశీ పెట్టుబడులూ మనకే ఎక్కువగా వస్తున్నాయి... తయారీరంగంలో అగ్రగామి ప్రపంచ కంపెనీలన్నీ మన వద్దకే వరుస కడుతున్నాయి... డేటా సెంటర్ల ఏర్పాటులో దారులన్నీ భారత్‌కే చేరుకుంటున్నాయి... మొబైల్ ఫోన్ల ఉత్పత్తిలో మొదటి స్థానాన్ని సంపాదించుకుంటున్నాం... లాంటి ఘనమైన ప్రకటనలన్నీ ఇతర దేశాలతో పోల్చిచూసుకునేవే! అంతర్లీనంగా చైనాతో పోల్చిచూసుకోవటమే ఎక్కువగా ఉంటుంది. ఇది రాజకీయనేతలకే పరిమితం కావటం లేదు. మన కార్పొరేట్ రంగమూ, దాంట్లో భాగస్వాములైన వ్యూహకర్తలూ, మేధావులూ, స్వేచ్ఛా వ్యాపారంలో గట్టి నమ్మకం ఉన్న వాళ్లూ చైనాతో ఏదో విధంగా పోలిక తీసుకువస్తూనే ఉన్నారు.

సాధారణ ప్రజల దృష్టి నుంచి చూస్తే చైనాతో అన్నిరంగాల్లో పోల్చుకోవటం అంత తక్షణ అవసరంగా అన్పించదు. వారికి అవసరమయ్యే ఉపాధికల్పనతో పోల్చిచూస్తేనే ప్రయోజనం ఉంటుంది. ప్రజలకు గౌరవమైన ఉపాధి కల్పించటమే అన్నిటికంటే కీలకమైంది. ప్రజాస్వామ్యం అంటే ప్రజలందరికీ ఓటుహక్కు కల్పించటం, అయిదేళ్లకొకసారి ప్రభుత్వాలు శాంతియుతంగా మారటం, బహుళ రాజకీయ పార్టీలు క్రియాశీలకంగా ఉండటం.. మాత్రమే కాదన్న భావన ఎప్పుడో మారిపోయింది. పనిచేయగలిగిన సామర్థ్యం ఉన్న ప్రజలకు ఉపాధి కల్పించటమూ, ఆ సామర్థ్యాన్ని నిరంతరం పెంపొందించే విధంగా తగిన ఏర్పాట్లు చేయటమూ ప్రజాస్వామ్య పాలనకు గీటురాయిగా ఉండాలన్న భావనే ఇప్పుడు ప్రబలంగా ఉంది. ఈ రెండింటినీ నిర్లక్ష్యం చేయటమే అనేక దేశాల్లో యువకులనూ, విద్యార్థులనూ వీధుల్లోకి వచ్చేలా చేస్తోంది. పాఠశాలల్లో టీచర్లు తగినంతగా లేరన్న కారణంతో ఫ్రాన్స్‌లో జెన్‌జీ ఆందోళన వెనుకా అదే ఉంది. నీట్ పరీక్షల్లో అక్రమాలను వ్యతిరేకిస్తూ భారత్‌లో ఆరంభమైన కాక్రోచ్ ఉద్యమం వెనుకా భ్రష్టుపడుతోన్న విద్యారంగంపై ఆక్రోశమే ఉంది. ఉపాధి సామర్థ్యాలను పెంపొందించటంలో విద్యారంగానిదే కీలకపాత్ర అన్నది అందరికీ తెలిసిందే. చైనాతో పోల్చితే మన ఉపాధి సామర్థ్యాలు ఎక్కడో ఉంటాయి. ఆ సామర్థ్యాలను పెంచే విద్యా, నైపుణ్యశిక్షణ రంగాలు కూడా అనుకున్న లక్ష్యాలకు మైళ్లదూరంలోనే నిలిచిపోతున్నాయి. దేశ జనాభాలో యువత అధికంగా ఉండటం భారత్‌కు లభించిన బ్రహ్మాండమైన సదవకాశంగా వర్ణించటం పదిహేనేళ్లుగా విపరీతంగా జరుగుతోంది. దీన్నే 'డెమొగ్రాఫిక్ డివిడెండ్'గా జనాభా నిపుణులూ, ఆర్థికవేత్తలూ వర్ణించారు. వాళ్లు వర్ణించినట్లుగానే 2040 వరకూ మనకు ఆ సదవకాశం ఉంది. వికసిత భారత లక్ష్యం చేరాలంటే ముందుగా దీన్ని ఉపయోగించుకోవాలి. చైనాకూ ఒకప్పుడు ఈ అవకాశం బాగా ఉండేది. దాన్ని చాలా వరకూ పూర్తిగా సద్వినియోగం చేసుకుంది. 2012--2015 మధ్య నాటికి అక్కడ యువకుల సంఖ్య తగ్గి వృద్ధుల సంఖ్య పెరగటం మొదలైంది. అందుకే డెమొగ్రాఫిక్ డివిడెండ్ చైనాలో ముగిసిందనే చెప్పుకోవాలి. కానీ అప్పటికే ఉపాధికల్పనలోనూ, దానికి అవసరమైన సామర్థ్యాల కల్పనలోనూ చైనా గణనీయమైన ప్రగతిని సాధించింది. వ్యవసాయేతర రంగాల్లో ఉపాధికల్పనకు చేయూతనివ్వటంలో చైనాతో సాటిరాగల దేశం 1950 తర్వాత మరొకటి లేదు. దాంతోనే 85 కోట్ల మందిని నాలుగు దశాబ్దాల కాలంలో దారిద్ర్యరేఖకు ఎగువకు తీసుకువెళ్లి మధ్యతరగతిగా మార్చటంలో చైనా చరిత్రను సృష్టించిందని కిషోర్ మహబూబనీ లాంటి వ్యాఖ్యాతలు ఇప్పటికే చాలా వేదికలపై బలంగా చెప్పారు. ఇతర దేశాలను ఆక్రమించుకుని వలసలుగా మార్చుకోకుండా, దీర్ఘకాలిక యుద్ధాలకు దిగకుండా దీన్ని సాధించటం 20వ శతాబ్దపు అద్భుతంగా కిషోర్ వర్ణించారు. సరిహద్దు తగాదాల వల్ల చైనాను నిరంతరం అనుమానంతోనూ, అక్కడ జరిగిన ప్రతి పరిణామాన్నీ శంకించే దృష్టితోనూ చూడటం వల్ల గుణపాఠాలూ నేర్చుకునే అవకాశాన్నీ మనం కోల్పోయాం. అధికారం కోసం ఏదో ఒకటి మాట్లాడే రాజకీయాలు.. నిష్పాక్షిక దృష్టిని మసకబార్చుతాయనటానికి ఇంతకంటే నిదర్శనం మరొకటి లేదు. ఒక మనిషిని గానీ దేశాన్ని గానీ నిరంతరం శత్రుదృష్టితో చూడటం వల్ల ఎప్పుడూ వాస్తవాలకు దూరంగానే ఉండిపోవాల్సి వస్తుంది. చైనా 1949 తర్వాత విద్యా, ఆరోగ్యరంగాల్లో గణనీయంగా పెట్టుబడులు పెట్టింది. అది 1980ల తర్వాత ఆర్థికపురోగతికి చాలా ఉపయోగపడింది. 2000 వరకూ కూడా మనం ఈ రెండు రంగాల్లో పెట్టిన పెట్టుబడులు చాలా తక్కువ. ఆ తర్వాత కొంత పెరిగినా చైనాతో ఏ రకంగానూ పోల్చలేం.

ప్రజాస్వామ్యానికి గీటురాయి ఉపాధి అవకాశాలనూ, అందుకు అవసరమైన సామర్థ్యాలనూ కల్పించటమే అనుకుంటే భారతదేశం చేయాల్సిన ప్రయాణం అసాధారణమైంది. ఇప్పటివరకూ చేసింది ఏ మాత్రమూ సరిపోనిది. చైనాను మించిపోయి జనాభాపరంగా మొదటి స్థానానికి చేరుకున్నా కార్మికశక్తి భాగస్వామ్య రేటులో (లేబర్ ఫోర్స్ పార్టిసిపేషన్ రేట్) ప్రపంచ సగటుకంటే మనం తక్కువగా ఉన్నాం. అంటే పనిచేసే వయస్సులో ఉన్నవాళ్లకి తగిన ఉపాధిని కల్పించటంలో ప్రపంచ సగటుని కూడా చేరుకోలేకపోతున్నాం. దీన్నే పనిచూపించలేని భారతంగా వర్ణిస్తూ ఇటీవలే సంతోష్ మెహరోత్రా, జాజతీ పరీడా 'ఇండియా అవుట్ ఆఫ్ వర్క్' పేరుతో ఒక పుస్తకాన్ని ప్రచురించారు. చదువుకున్న యువతలో నిరుద్యోగం పెరిగిపోవటం ఇబ్బందికర పరిస్థితిని సృష్టిస్తోంది. విద్యార్హతలూ, నైపుణ్యాలున్నా తగిన ఉద్యోగాలు రావటంలేదని భావించటం యువతలో పెరుగుతుంటే.. తమ అవసరాలకు తగిన వ్యక్తులు మార్కెట్‌లో దొరకటంలేదని కంపెనీలు వాపోతున్నాయి. మొత్తంమీద ఉద్యోగకల్పనలో ఎదురవుతున్న దుస్థితి 45 ఏళ్లలోపు వ్యక్తుల్లో ఆత్మహత్యలకు ప్రధానకారణమవుతోంది. ఆత్మహత్యల్లో 66శాతం ఈ వయస్సు వారే ఉంటున్నారు. అన్నిరకాలుగా ఉద్యోగాల కోసం ప్రయత్నించి విసిగిపోయి, పై చదువులను కొనసాగించకుండా, ఏ శిక్షణ పొందకుండా, దొరికిన ఏదో ఒక పనిలో కుదురుకోకుండా (నాట్ ఇన్ ఎడ్యుకేషన్, ఎంప్లాయిమెంట్ ఆర్ ట్రైనింగ్--నీఈఈటీ) మిగిలిపోతున్న వారి సంఖ్య ప్రమాదకరంగా పెరిగిపోతోంది. నీఈఈటీ వర్గంగా పిలిచే ఇట్లాంటి వాళ్ల సంఖ్య 2021 నాటికే 12.1 కోట్లకు చేరింది. 2017--18లో 5.1కోట్లు ఉన్న ఈ సంఖ్య మూడేళ్లలో రెట్టింపు పైగా పెరిగింది. ఇట్లాంటి వాళ్లు ఎంత పెరిగితే అంతగా సామాజిక వైషమ్యాలకు అవకాశాలూ ఏర్పడతాయి. అసంతృప్తులు తీవ్రభావజాలాల వైపు మొగ్గే విధంగానూ చేస్తాయి. జనరల్ డిగ్రీ పూర్తిచేసిన వాళ్లల్లో నిరుద్యోగిత 30శాతానికి పైగా చేరుకుంది. సాంకేతిక డిగ్రీలు ఉన్న వాళ్ల పరిస్థితీ ఏమంత బాగోలేదు. వాళ్లల్లో కూడా 18 నుంచి 26 శాతం వరకూ ఉద్యోగాల్లేకుండా ఉన్నారు. పోస్టు గ్రాడ్యుయేట్లలోనూ (20 నుంచి 30శాతం) అదే పరిస్థితి కనపడుతుంది. మహిళల పరిస్థితి మరింత ఘోరంగా ఉంది. కార్మికశక్తిలో మహిళల భాగస్వామ్యం ప్రపంచంలో అతితక్కువ ఉన్న దేశాల్లో మనం మొదటి స్థానంలో ఉన్నాం.

వచ్చే పదిహేనేళ్లలో ఏడాదికి కోటి మంది చదువుకున్న యువత ఉపాధి మార్కెట్‌లోకి అడుగుపెడతారు. వీళ్లల్లో 20శాతం మందికి పైగా 12వ తరగతికి పై స్థాయి విద్యను పూర్తిచేసిన వాళ్లే ఉంటారు.

ఎడిటర్ చైతన్య

భారత్‌లో అమెజాన్ 65వేల కోట్ల పెట్టుబడి

మొదటిపేజీ తరువాయి

అమెజాన్ సంస్థ భారీ పెట్టుబడి ప్రకటించింది. 2030 నాటికి భారత్‌లో పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టుల్లో 7 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. భారత కరెన్సీలో సుమారు రూ.65 వేల కోట్లు పెట్టుబడిగా పెట్టనుంది. దీనిద్వారా తన పునరుత్పాదక ఇంధన పోర్ట్‌ఫోలియోను గణనీయంగా విస్తరించడంతో పాటు, సుస్థిరమైన ఇంధన భద్రతవైపు భారత్ వేస్తున్న అడుగులకు తోడ్పాటు అందించనున్నామని అమెజాన్ వెల్లడించింది. ఇప్పటికే భారత్‌లో ప్రకటించిన 4 బిలియన్ డాలర్ల పెట్టుబడికి ఈ మొత్తం అదనమని పేర్కొంది.

ఈ పెట్టుబడుల ప్రణాళికలో భాగంగా అమెజాన్ మొత్తం 934 మెగావాట్ల (వీఔ) సామర్థ్యం కలిగిన నాలుగు కొత్త పవన, సౌర విద్యుత్ ప్రాజెక్టులను చేపట్టనుంది. వీటిలో కర్ణాటకలో 234 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టు (ఆసియాలో అమెజాన్ అతిపెద్ద ప్రాజెక్టు), కర్ణాటకలోనే 200 మెగావాట్ల సామర్థ్యం గల సౌర, పవన విద్యుత్ ప్రాజెక్టు, మధ్యప్రదేశ్‌లో 300 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టు, రాజస్థాన్‌లో 200 మెగావాట్ల సౌర విద్యుత్ ప్రాజెక్టులు చేపట్టనుంది. అమెజాన్ ప్రాజెక్టులు పూర్తయితే దాదాపు 35 లక్షల గృహాలకు సరిపడే విద్యుత్ ఉత్పత్తి జరుగుతుందని అమెజాన్ ఓ ప్రకటనలో పేర్కొంది. 2040 నాటికి నెట్-జీరో కార్బన్ లక్ష్యాన్ని సాధించడంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. విద్యుత్ వినియోగం ద్వారా వచ్చే కర్బన ఉద్గారాలను 2030 నాటికి 65 శాతం తగ్గించాలనే కొత్త ప్రపంచ లక్ష్యాన్ని ఈ సందర్భంగా అమెజాన్ ప్రకటించింది.

సోనియాగాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదు?: కేటీఆర్

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్: సోనియాగాంధీ ఆత్మకథలో తెలంగాణ ప్రస్తావన ఎందుకు లేదని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. మంగళవారం ఆయన మీడియాతో ఇష్టాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... "సోనియాగాంధీ ఆత్మలో తెలంగాణ లేదు.. గుండెల్లోనూ లేదు. తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ భిక్ష కాదు.. ప్రజల పోరాటం ఫలితం. ఉద్యమ ఉప్పెనలో కొట్టుకుపోతామన్న భయంతోనే తెలంగాణ ఇచ్చారు. తెలంగాణ ఆకాంక్షలను కాంగ్రెస్ ఎప్పుడూ రాజకీయ కోణంలోనే చూసింది. ఉద్యమ చరిత్రను కాంగ్రెస్ ఎప్పటికీ చెరిపివేయలేదు.

ముసీలో పది టీఎంసీల నీరు పోస్తామని అంటున్నారు... ఆ నీరు హైదరాబాద్ ప్రజలకు ఇవ్వొచ్చు కదా. కరవులో మూసీ సుందరీకరణ అవసరమా? మేనిఫెస్టోలో ఏం చెప్పారో కాంగ్రెస్ నేతలకు గుర్తు ఉందో... లేదో.. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు, తగిన సమయంలో బుద్ధి చెబుతారు. చివరి వంద రోజుల్లో మాయ చేస్తే సరిపోతుందన్న అహంకారంతో వ్యవహరిస్తున్నారు.. అలాంటి వారికి ప్రజలు గతంలో ఎలా బుద్ధి చెప్పారో చూశాం. డీపీఆర్‌లు వెనక్కు రావడం కాంగ్రెస్ ప్రభుత్వ సామర్థ్యానికి నిదర్శనం. కేసీఆర్ మూడేళ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేస్తే... కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లలో మహారాష్ట్ర సీఎం అపాయింట్ మెంట్ సాధించింది. అసెంబ్లీలో నాపై సీఎం ఆరోపణలు చేసి రెండు నెలలు గడిచిపోయింది. 8వేల ఎకరాల వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశాను.. సీఎం మాటలకు ఇంకా ఏం విలువ ఉంటుంది?ఎర్రవల్లి ఫామ్ హౌజ్ వెయ్యి ఎకరాలు అని చెబుతూ వచ్చారు.. చివరకు 67 ఎకరాలు మాత్రమే అని సీఎం అంగీకరించారు. తెలంగాణకు ప్రథమ విలన్, శత్రువు కాంగ్రెస్ పార్టీయే" అని కేటీఆర్ విమర్శించారు.

కాంగ్రెస్ నయవంచనను ప్రజలు గుర్తించారు

మొదటిపేజీ తరువాయి

గాంధీభవన్ సాక్షిగా ప్రజలకు ఇచ్చిన మాటను ఎందుకు నిలబెట్టుకోలేదని ప్రశ్నించారు. దీనికి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

"తొలి క్యాబినెట్ భేటీలోనే ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత కల్పిస్తామన్న హామీ నీటిమూటగానే మిగిలింది. ఇప్పటివరకు 38 క్యాబినెట్ సమావేశాలు జరిగినా.. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత ఎందుకు కల్పించలేదు? మ్యానిఫెస్టో పేరుతో మాయమాటలు చెప్పి.. అధికారంలోకి వచ్చాక హామీల అమలును గాలికొదిలేశారు. ఆరు గ్యారంటీలు, 420 హామీలతో అరచేతిలో వైకుంఠం చూపించి, అధికారంలోకి వచ్చాక ఒక్కొక్క హామీకి తూట్లు పొడిచారు. కాంగ్రెస్ నయవంచనను తెలంగాణ ప్రజలు ఇప్పటికే గుర్తించారు. ఇక మిగిలింది తగిన గుణపాఠం చెప్పడమే" అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మరమ్మతులు చేస్తుండగా గ్యాస్ బ్లోఅవుట్ జరిగింది: ఓఎన్‌జీసీ

మొదటిపేజీ తరువాయి



మరమ్మతు పనులు జరుగుతుండగా గ్యాస్ బ్లో అవుట్ జరిగినట్లు తెలిపింది.

" సమాచారం అందిన వెంటనే ఓఎన్‌జీసీ సిబ్బంది రాజమండ్రి విపత్తు నిర్వహణ బృందాన్ని అప్రమత్తం చేశారు. వారు హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకొని తగిన భద్రత, వెల్ కంట్రోల్ చర్యలను ప్రారంభించారు. ముందు జాగ్రత్త చర్యగా బావి చుట్టూ 500 మీటర్ల పరిధిలోని ప్రాంతాన్ని దిగ్బంధించి, సమీపంలోని నివాసితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. జాతీయ రహదారి 216పై ప్రభావితమైన మార్గంలో వాహనాల రాకపోకలను ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మళ్లించారు. ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను తాత్కాలికంగా నిలిపివేశారు. ముందుజాగ్రత్త చర్యగా వాటర్ బ్లాంకెట్ (నీటి పొర)ను కూడా ఏర్పాటు చేశారు. సహాయక చర్యల కోసం జిల్లా యంత్రాంగం, సంబంధిత రాష్ట్ర అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటున్నాం" అని ఓఎన్‌జీసీ పేర్కొంది.

మామిడికుదురులో అదుపులోకి వచ్చిన బ్లో అవుట్

గ్యాస్ బ్లో అవుట్ అదుపులోకి వచ్చింది. దీంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. బురద పంప్ చేసి షియర్ ర్యామ్ ఏర్పాటు చేసిన అధికారులు క్రమంగా లీకేజీని అదుపులోకి తెచ్చారు.

తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి..

మొదటిపేజీ తరువాయి

గుజరాత్ పారిశ్రామికవేత్తలకు మంత్రి శ్రీధర్‌బాబు ఆహ్వానం
2047 నాటికి 3 లక్షల కోట్ల డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం
అహ్మదాబాద్‌లో ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ రోడ్‌షో..
ప్రముఖ పారిశ్రామికవేత్తలతో ముఖాముఖి భేటీలు

నవంబరు 17: తెలంగాణను ప్రపంచస్థాయి పారిశ్రామిక, పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఐటీ, ఎలక్ట్రానిక్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. 2047 నాటికి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 3 లక్షల కోట్ల డాలర్ల స్థాయికి చేర్చాలన్న లక్ష్యంతో తెలంగాణ రైజింగ్-2047 విజన్‌ను రూపొందించామని వెల్లడించారు. ఈ ప్రగతి ప్రస్థానంలో గుజరాత్ పారిశ్రామికవేత్తలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలున్నాయని, తమ వ్యాపార విస్తరణకు రాష్ట్రాన్ని గమ్యస్థానంగా ఎంచుకోవాలని కోరారు.

డిసెంబరు 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026లో పాల్గొని రాష్ట్రంలో పెట్టుబడుల అవకాశాలను పరిశీలించాలని పారిశ్రామికవేత్తలకు విజ్ఞప్తి చేశారు.

గుజరాత్ పారిశ్రామికవేత్తలతో మమేకం

అహ్మదాబాద్‌లోని తాజ్ స్కైలైన్ హోటల్‌లో సోమవారం తెలంగాణ ప్రభుత్వం, ఫిక్కీ సంయుక్తంగా నిర్వహించిన ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ రోడ్‌షోలో మంత్రి శ్రీధర్‌బాబు ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. గుజరాత్ పారిశ్రామికవేత్తలు దేశంలోనే అత్యంత బలమైన పారిశ్రామిక సంస్థలను నిర్మించారని, వారిలో చాలామంది ఇప్పటికే తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించారని పేర్కొన్నారు. అన్ని స్థాయిల పెట్టుబడులకు అనువైన పారిశ్రామిక వాతావరణాన్ని రాష్ట్రంలో కల్పిస్తున్నామని తెలిపారు. గుజరాత్ వ్యాపారవేత్తలు తెలంగాణతో కలిసి ఎదగాలని, రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

పెట్టుబడుల అవకాశాలపై ప్రజెంటేషన్

తెలంగాణలో అందుబాటులో ఉన్న పారిశ్రామిక మౌలిక వసతులు, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం, వివిధ రంగాల్లో అవకాశాలను రాష్ట్ర అధికారుల బృందం గుజరాత్ పారిశ్రామికవేత్తలకు వివరించింది. తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ ఎండీ శశాంక, పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి కృష్ణ ఆదిత్య, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి ప్రజెంటేషన్లు ఇచ్చారు.

ఇప్పటికే తెలంగాణలో పరిశ్రమలు నిర్వహిస్తున్న సంస్థల ప్రతినిధులు తమ పెట్టుబడి అనుభవాలను వివరించారు. రాష్ట్రంలో వ్యాపార కార్యకలాపాల విస్తరణకు ఉన్న అవకాశాలు, పారిశ్రామిక అనుకూలతలను ప్రస్తావించారు.

ప్రముఖ సంస్థల ప్రతినిధులతో భేటీలు

రోడ్‌షో అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు గుజరాత్‌కు చెందిన ప్రముఖ పారిశ్రామిక సంస్థల ప్రతినిధులతో విడివిడిగా సమావేశమయ్యారు. ఇంధన, ఔషధ, వస్త్ర, రసాయన, ఆహార శుద్ధి, సాంకేతిక రంగాలకు చెందిన సంస్థల ఉన్నతాధికారులతో చర్చించారు. తెలంగాణలో కొత్త పెట్టుబడులు పెట్టడం, ఇప్పటికే ఉన్న వ్యాపార కార్యకలాపాలను విస్తరించడం, రెండు రాష్ట్రాల మధ్య పారిశ్రామిక భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడంపై చర్చలు జరిపారు.

కార్యక్రమంలో ఫిక్కీ గుజరాత్ రాష్ట్ర మండలి సభ్యుడు, బ్లూక్రాఫ్ట్ ఆగ్రో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిద్ధార్థ్ చౌధరి, ఫిక్కీ గుజరాత్ రాష్ట్ర మండలి డైరెక్టర్ బిజు నంబూదిరిలు కూడా పాల్గొన్నారు.

'అక్వాన్' తుపానుపై సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

మొదటిపేజీ తరువాయి

ఆ రెండు రోజులూ గండమే

"ఇటీవల కాలంలో రాష్ట్రాన్ని మూడో తుపాను తాకుతోంది. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సిబ్బంది ద్వారా ప్రజలకు ఎప్పటికప్పుడు ఈ సమాచారం పంపాలి. చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలినా వెంటనే క్లియర్ చేయాలి. ప్రభావిత ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాలి. తుపానుతో కురిసే భారీ వర్షాలకు చెరువులు, కాలువలకు గండ్లు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి" అని సీఎం దిశానిర్దేశం చేశారు.

ఎల్‌నినో, వరుస తుపాన్లతో తీవ్ర నష్టాలు..

మొదటిపేజీ తరువాయి

దిల్లీ: కేంద్రం నుంచి ఏపీకి అందాల్సిన ఆర్థిక సాయం.. రాయలసీమ అభివృద్ధికి కీలకమైన హార్టికల్చర్ హబ్ ప్రాజెక్టు.. ఈ రెండు అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు దిల్లీలో కీలక చర్చలు జరిపారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో భేటీ అయిన సీఎం.. రాయలసీమ హార్టికల్చర్ హబ్‌కు సంబంధించి ఇప్పటికే సిద్ధం చేసిన ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకురావాలని కోరారు. వరుస తుపాన్లు, ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం ఎదుర్కొంటున్న నష్టాలు, ఆర్థిక ఇబ్బందులను కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. అర్నబ్, మరుసు తుపాన్ల వల్ల జరిగిన నష్టంపై ఇప్పటికే కేంద్రానికి సమగ్ర వివరాలు పంపిన విషయాన్ని గుర్తుచేశారు. ఎల్‌నినో పరిస్థితుల కారణంగా తలెత్తిన సమస్యలను వివరించి.. రాష్ట్రానికి అవసరమైన ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సీఎం వెంట రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ఉన్నారు.

ఆడబిడ్డపై ఇలాంటి నిందలా?.. జగన్‌పై షర్మిల ఆగ్రహం

అమరావతి: తండ్రి వయసున్న చంద్రబాబుకు శుభలేఖ అందిస్తే చెట్టపట్టాల్ అంటారా? ఆత్మీయ సంబంధాలని అంటగడతారా?ఇది వావి వరసలు తెలిసినోడు చేసే పనేనా? సమాజం పట్ల విలువలు ఉన్నోడు రాసే రాతలేనా?మనిషై పుడితే ఆడబిడ్డ మీద వేసేవి ఇలాంటి నిందలా?.. అని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల్(గా హ్ఫుతీఎఅశ్రీఘ) మండిపడ్డారు. తనపై సాక్షి పత్రికలో రాసిన కథనంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. "పెళ్లి పిలుపులోనూ రాజకీయ కోణం వెదుకుతారా?ఆనాడు తన పిల్లల పెళ్లిళ్లకు చంద్రబాబును వైఎస్ ఆహ్వానించారు. అంటే ఆయన కూడా చంద్రబాబుతో చెట్టపట్టాల్ వేసుకొని తిరిగినట్లా? ఆడబిడ్డలపై నీలాపనిందలు వేయడమే జగన్ పత్రిక విధానమా?ఇది వైకాపా అండ్ కో నీచపు బుద్ధికి, దిగజారుడు సంస్కారానికి పరాకాష్ఠ. ఇలాంటి రాతలకు సంజాయిషీ జగన్ ఇస్తారా.. సాక్షితో ఇప్పిస్తారా?సాక్షి దినపత్రికలో రాసిన కథనం తీవ్ర అభ్యంతరకరం. నాకు, నా కుటుంబానికి జరిగిన వ్యక్తిత్వ హననం. అక్కచెల్లెమ్మల మీద అమితమైన ప్రేమ అని చెప్పే మీరు.. మీ పత్రికలో ఇలాంటి చెట్టపట్టాల్ వార్తను ఎలా సమర్థించుకుంటారు?ఒక ఆడబిడ్డ మీద నీలాప నిందలు వేయడమా మీ పత్రిక విధానం? తల్లి, చెల్లి అనే భేదం లేకుండా బురద రాతలు రాయించడమే మీ అజెండా?ఇది మీరే దగ్గరుండి రాయించిన రోత రాతలా? సమాధానం చెప్పాలి.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 18, 2026

కార్మిక శాఖలో 150 కోట్ల కుంభకోణం జరిగింది

డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్
రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బిఆర్ఎస్.

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో జరిగిన అన్ని కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..

ట్రయల్ బ్లెజర్ కంపెనీ వాల్లు ఒక్కొక్క క్లెయిమ్ కు లక్ష రూపాయలు తీసుకుటున్నారు.

ఫేక్ ఎఫ్ఐఆర్ లు బుక్ చేసి, ఫేక్ డెత్ సర్టిఫికెట్లు తీసుకొచ్చి,ఫేక్ లీగల్ హెయిర్ సర్టిఫికెట్లు సృష్టించి క్లెయిమ్స్ తీసుకున్నారనీ ఆరోపించారు

అయితే ఇది కేవలం పెద్ద పల్లి,మంచిర్యాలలో మాత్రమే కాదు.

హైదరాబాద్ లోని చిక్కడపల్లి కార్యాలయం కేంద్రంగా జరిగిందనీ

600 కోట్లు ఎటిసి లకు పంపించిన డబ్బు కాకుండా,

కార్మిక శాఖలో 150 కోట్ల కుంభకోణం జరిగిందనీ మండిపడ్డారు

సెస్ ద్వారా బోర్డు లోకి వచ్చిన డబ్బును బ్యాంకుల్లో తాకట్టు పెట్టి 346 కోట్లు ట్రయల్ బ్లెజర్ కంపెనీకి పంపితే, ఆ కంపెనీ హెచ్ డి ఎఫ్ సి మరియు క్రెడిట్ యాక్సెస్ లైఫ్ కంపెనీలకు మళ్లించారు.

సహజ మరణాలకు చెల్లించాల్సిన 250 కోట్లు క్రెడిట్ యాక్సెస్ లైఫ్ కంపెనీకి పంపించారనీ తెలిపారు

కానీ క్రెడిట్ యాక్సెస్ లైఫ్ కంపెనీకి 250 కోట్లు చెల్లించే కెపాసిటీ లేదు.

అది కేవలం రెండేళ్ల కింద ప్రారంభించబడిన కంపెనీ.

ప్రధాన మంత్రి జీవిత భీమా యోజన పథకం కింద కేంద్రానికి చెల్లించాల్సిన డబ్బులు కేవలం 436 అయితే..

తెలంగాణ ప్రభుత్వం లక్షలాది మంది కార్మికుల నుండి వసూలు చేసిన ప్రీమియం రూ.1700 . అని

తెలంగాణలో భవన నిర్మాణ మరియు ఇతర రంగాల కార్మికులు 15 లక్షల 29 వేల మంది నుండి ఈ సొమ్ము



వసూలు చేశారు.

ప్రతి ఏడాది ప్రమాదవశాత్తు మరణించిన వారి సంఖ్య సగటున 730 మాత్రమే.

సహజ మరణాలు 8000 మాత్రమే. అని

వీరికి అందరికీ చెల్లించాల్సిన క్లెయిమ్స్ విలువ కేవలం 180 కోట్లు అయితే, ప్రభుత్వం చెల్లించే సొమ్ము 346 కోట్లు.

అంటే సుమారు ఇలా ఏడాదికి 150 కోట్లు దోచుంటున్నారనీ ఆరోపించారు

ఈ కుంభకోణం పై భీమా కంపెనీల అధికారులకు ఫిర్యాదు చేస్తే స్పందించడం లేదనీ

పోలీసులకు ఫిర్యాదు చేస్తే కనీసం తీసుకోవడం లేదు.

కానీ ఏదో ఒకరోజు కార్మిక శాఖ అధికారులు మరియు వారి వెనుక ఉన్న రాజకీయనాయకులు జైలుకు వెళ్తారు.

ఈ కుంభకోణం అంతా జరిగినపుడు కార్మిక శాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి ఉన్నారు.

వక్ఫ్ బోర్డు డబ్బులను పక్క దారి పట్టిస్తే వారు ఊరుకోరనీ అన్నారు

ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు ఇతర అవసరాల కోసం వాడితే ఎవరూ మాట్లాడలేదు. ఎస్సీ నిధులను హుస్సేన్ సాగర్ సుందరీకరణకు వాడారు.

ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మంత్రుల బాత్రూం రిపేర్లకు వాడితే ఎవరూ పట్టించుకోలేదనీ

కార్మిక శాఖకు సంబంధించిన వేల కోట్ల రూపాయలు తిరిగి కార్మిక సంక్షేమ శాఖ బోర్డుకు వచ్చే వరకు పోరాడాలి.

అందుకోసం ఒక ఐక్య వేదిక ఏర్పాటు చేయాలనీ

వేలాది మందితో చీమల దండు లాగా హైదరాబాద్ లో నిరసన తెలపాలి.

ఎలాన్ మస్క్ ఒక బిలియన్ మరమనుషులను తయారు చేస్తున్నారనీ

డ్రైవర్ లేని కార్ల వలే, మనుషులు అవసరం లేకుండానే కార్మికులు చేస్తున్న పని మర మనుషులు చేసే పరిస్థితి రాబోతుంది.

అది వస్తే, కార్మికులకు పని దొరకదు. మనుషులు పని దొరకక రోడ్లపై బిక్షగాళ్లుగా పనిచేసే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు.

రేవంత్ రెడ్డి ప్రభుత్వం గ్రీన్ ఎస్ఎం కార్లను తీసుకొచ్చి కిలోమీటర్ కు రూ.8 చొప్పున వసూలు చేస్తామంటుందనీ ధ్వజమెత్తారు

లోన్స్ తెచ్చుకొని,బంగారం కుదవెట్టి డబ్బులు తెచ్చుకొని క్యాబ్ లు నిడిపే కార్మికుల పరిస్థితి ఏమై పోవాలనీ అన్నారు

ఇలాంటి ప్రమాదాల నుండి మనకు రక్షణ కావాలంటే మనం ఐక్యంగా పోరాడాలి.

మన హక్కులను కాపాడుకోవాలి.

ఇందిరమ్మ పాలన,ప్రజా పాలన దోపిడీ ప్రతీకార పాలనగా మారిందనీ మండిపడ్డారు

తెలంగాణ భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధుల పరిరక్షణ కి,దీ=ఖ నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు నారాయణ ఆధ్యక్షతన జరిగిన రౌండ్ టేబుల్ కార్యక్రమములో దీ=ఖ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య ఌఖజ× అధ్యక్షుడు సూర్యం, ×ఖీఖ అధ్యక్షురాలు అనురాధ, ఌ×ఖజ నాయకులు, యాదగిరి, దీచీ=ఖూ అధ్యక్షుడు కమర్ల ఐలయ్య, స్ఫూర్తి యూనియన్ అధ్యక్షులు కుమార్ , సిఐటియు నాయకుడు రాజు ఎలక్ట్రీషియన్ యూనియన్ అధ్యక్షులు కొండలరెడ్డి దీ=ఖ,దీజ యూనియన్ ప్రధాన కార్యదర్శి పాలడుగుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి చెస్ పోటీలకు ఎంపికైన అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థి

చెస్ ఆడడం వలన అనేక లాభాలు విద్యార్థులకు చేకూరుతాయి
మానసిక ఒత్తిడి నుంచి జయించవచ్చు

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

చెస్ అనేది అనేక ప్రయోజనాలు అందించి మేధోసంపతిని పెంపొందించే మనోహరమైన క్రీడా అని ఈ క్రీడను క్రమం తప్పకుండా ఆడడం వల్ల కలిగే ప్రయోజనాలు అధికమని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లి (హై) లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలకు చెందిన విద్యార్థి జి.అభయ్ రామ్, 6వ తరగతి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ప్రత్యేకంగా నిర్వహించినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామాజిక సంబంధాలు మెరుగుపరచుకోవడంలో చెస్ క్రీడా కీలక పాత్ర పోషిస్తుందని, ప్రతిరోజు కొంత సమయం చెస్ ఆడడం వలన జ్ఞాపక శక్తి పెరుగుతుందని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు.

ప్రపంచవ్యాప్తంగా ఈ క్రీడకు చాలా క్రేజ్ ఉందని, పిల్లలు ఈ క్రీడ పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తున్నారని వారు చెప్పారు. పాఠశాలలో సైతం అనుభవజ్ఞులైన వ్యాయామ ఉపాధ్యాయులచే చెస్ క్రీడలో శిక్షణ ఇప్పిస్తూ వివిధ స్థాయిలలో నిర్వహింపబడేటువంటి పోటీలకు సైతం ఎంపిక చేస్తూ అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు ప్రోత్సాహం అందించడం జరుగుతుందని వారు చెప్పారు.

ఈ క్రమంలో ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా భగత్ నగర్ లోని మల్లమ్మ మార్కెట్ వద్ద చైతన్య క్లబ్లో గజ్వేల్ చెస్ అకాడమీ మరియు విశ్వనాధ్ చెస్ అకాడమీ వారు సంయుక్తంగా నిర్వహించినటువంటి జిల్లా స్థాయి చెస్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి జి.అభయ్ రామ్,6వ తరగతి, అద్భుత ప్రదర్శన కనబరచి 9వ స్థానాన్ని కైవసం చేసుకోవడమే కాకుండా త్వరలో గజ్వేల్ లో నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు సైతం ఎంపికవ్వడం చాలా హర్షించదగ్గ విషయమని వారు చెప్పారు.

విజేతకు పుష్పగుచ్ఛాన్ని అందజేసి, రాష్ట్రస్థాయిలోనూ అత్యుత్తమ విజయాన్ని నమోదు చేసి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు

ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

వర్చువల్ కనెక్ట్ ద్వారా 400కు పైగా విద్యాసంస్థశ్రీబ

సైబరాబాద్ మూవ్స్--2026కు ముందు వర్చువల్ కనెక్ట్ ద్వారా 400కు పైగా విద్యాసంస్థల్లోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ×ూూ, లైవ్ వర్చువల్ సెషన్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయులు మర లో విద్యాసంస్థల యాజమాన్యాలతో నేరుగా ముచ్చటించారు.

ఈ కార్యక్రమంలో 400కు పైగా విద్యాసంస్థలు జూమ్ ద్వారా పాల్గొనగా, మరో 200--300 మంది యూట్యూబ్ మరియు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వీక్షించారు. అనేక పాఠశాలల్లో తరగతి గదులు సమావేశ మందిరాల్లో విద్యార్థుల కోసం సామూహిక వీక్షణ ఏర్పాట్లు చేయడంతో వారు సమిష్టిగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఌజూజ) జజూ నవీద్ ఖాన్ మరియు ఔ=× ఫెలో శ్రీనివాస్ అల్లవల్లి, సైబరాబాద్ మూవ్స్--2026 లక్ష్యాలు, ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రాముఖ్యత మరియు పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ఎలా అందించవచ్చనే అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో ణజూ ట్రాఫిక్--× శ్రీ రవి కుమార్ మరియు అడిషనల్ ణజూ ట్రాఫిక్ హనుమంతరావు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ జవీజ కమిషనర్ మాట్లాడుతూ, సురక్షితమైన, ట్రాఫిక్ నిబంధనలు పాటించే ట్రాఫిక్ రద్దీ లేని రహదారులు, కారిడార్ల నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మెరుగైన నగరం, రాష్ట్రం, దేశ నిర్మాణానికి సమిష్టి భాగస్వామ్యం, సమన్వ మూవ్స్--2026 అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు. ట్రాఫిక్ రద్దీ లేని రవాణా వ్యవస్థ, సురక్షితమైన రహదారులు, మెరుగైన రోడ్డు క్రమశిక్షణ, స్వచ్ఛమైన గాలి మరియు ఆరోగ్యకరమైన పర్యావరణం కోసం చేపట్టిన ఒక ఉద్యమంలిలి అని వారు స్పష్టం చేశారు.

నగర రవాణా వ్యవస్థలో సానుకూల మార్పులు తీసుకురావడానికి విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ వినూత్న ఆలోచనలు, సూచనలు అందించాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన సందేశం స్పష్టమైనది: నగర ట్రాఫిక్‌లో వారు కేవలం ప్రయాణికులు మాత్రమే కాదు, పట్టణ రవాణా సమస్యల పరిష్కారంలో చురుకైన భాగస్వాములు మరియు కీలక బాధ్యత కలిగిన పౌరులు.

ఈ వర్చువల్ కనెక్ట్ కార్యక్రమాన్ని సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో, ఌజూజ సహకారంతో అమలు చేస్తున్న లిస్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్‌లిలో భాగంగా నిర్వహించారు. పాఠశాలలు, తల్లిదండ్రులు మరియు పోలీసులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, విద్యార్థుల రోజువారీ ప్రయాణాలను మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా మార్చడం, రహదారి భద్రత, ట్రాఫిక్ రద్దీ మరియు ట్రాఫిక్ నిబంధనల అమలుపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.

ఎ-ఎబఎలో జరగనున్న సైబరాబాద్ మూవ్స్--2026లో విద్యార్థులకు కలిగే అవకాశాలు

ఈ కార్యక్రమంలో విద్యార్థులు కింది అంశాలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం ఉంటుంది:

- లితమ నగరాన్ని అన్వేషించడం:లి భారీ ఇంటరాక్టివ్ ఫ్లోర్ మ్యాప్‌లపై తమ పాఠశాలలు, ఇళ్లు మరియు నిత్యం ప్రయాణించే మార్గాలను గుర్తించడం.
- లితరగతి గదులకు మించి అభ్యాసం:లి వాస్తవ మ్యాప్‌లు, డేటా మరియు ప్రాంతాల ద్వారా భూగోళశాస్త్రం, గణితం, పౌరశాస్త్రం మరియు పర్యావరణ శాస్త్రాన్ని ఆచరణాత్మకంగా నేర్చుకోవడం.
- రోడ్డు భద్రతపై అవగాహన:లి రహదారిని సురక్షితంగా దాటడం, ఫుట్‌పాత్‌లను సక్రమంగా వినియోగించడం మరియు బాధ్యతాయుతమైన ప్రయాణ విధానాలను తెలుసుకోవడం.
- లివినూత్న ఆలోచనల ప్రదర్శన:లి ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో ఉత్తమంగా ఎంపికైన తమ ఆలోచనలు, ప్రాజెక్టులను ప్రదర్శించే అవకాశం పొందడం.
- లినగర నిపుణులతో ముఖాముఖి:లి పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రణాళిక నిపుణులు, ఇంజనీర్లు, మెట్రో మరియు బస్సు రవాణా విభాగాల సిబ్బందితో పరస్పర చర్చలు జరిపి, భవిష్యత్ కెరీర్ అవకాశాలను తెలుసుకోవడం.

ముఖ్యమైన తేదీలు

- లినవంబర్ 20, 2026:లి ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రతిపాదనలు సమర్పించడానికి చివరి తేదీ.
- లినవంబర్ 26--28, 2026:లి ఎ-ఎబఎలో సైబరాబాద్ మూవ్స్--2026 కార్యక్రమం. సమయం: ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు.
- లిరిజిస్ట్రేషన్లు:లి ఎషఎ.ఎఎవతీఎఘఎ.ఎశీజవం.జన టెల్ సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ సైబరాబాద్ పోలీస్ విభాగాలు విద్యార్థులు, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సైబరాబాద్ మూవ్స్--2026లో చురుకుగా పాల్గొని, సురక్షితమైన, స్మార్ట్ మరియు సుస్థిరమైన సైబరాబాద్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చాయి.

సైబరాబాద్ మూవ్స్--2026కు ముందు వర్చువల్ కనెక్ట్ ద్వారా 400కు పైగా విద్యాసంస్థల్లోని 3.5 లక్షల మంది విద్యార్థులకు చేరువైన సైబరాబాద్ పోలీస్ మరియు జవీజ

సైబరాబాద్ మూవ్సలాల్ కార్యక్రమానికి ముందస్తుగా వినూత్న రీతిలో సైబరాబాద్ పోలీస్ మరియు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జవీజ) సంయుక్తంగా పాఠశాలలు, కళాశాలల విద్యార్థులతో వర్చువల్ ఇంటరాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమం ద్వారా 400కు పైగా విద్యాసంస్థల్లోని సుమారు లిఓ3.5 లక్షల మంది విద్యార్థులకులి88 చేరువయ్యాయి.

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్, ఌూ, మరియు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ జి. సృజన, ×ూూ, లైవ్ వర్చువల్ సెషన్ ద్వారా విద్యార్థులు, ఉపాధ్యాయుల విద్యాసంస్థల యాజమాన్యాలతో నేరుగా ముచ్చటించారు.

ఈ కార్యక్రమంలో 400కు పైగా విద్యాసంస్థలు జూమ్ ద్వారా పాల్గొనగా, మరో 200--300 మంది యూట్యూబ్ మరియు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా వీక్షించారు. అనేక పాఠశాలల్లో తరగతి గదులు మరియు సమావేశ మందిరాల్లో విద్యార్థుల కోసం సామూహిక వీక్షణ ఏర్పాట్లు చేయడంతో వారు సమిష్టిగా కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఌజూజ) జజూ శ్రీ నవీద్ ఖాన్ మరియు ఔ=× ఫెలో శ్రీ శ్రీనివాస్ అల్లవల్లి, సైబరాబాద్ మూవ్స్--2026 లక్ష్యాలు, ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రాముఖ్యత మరియు పట్టణ రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు విద్యార్థులు తమ వినూత్న ఆలోచనలను ఎలా అందించవచ్చనే అంశాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో ణజూ ట్రాఫిక్--× శ్కాలం రవి కుమార్ మరియు అడిషనల్ ణజూ ట్రాఫిక్ శ్రలాల్ హనుమంతరావు కూడా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మరియు జవీజ కమిషనర్ మాట్లాడుతూ, సురక్షితమైన, ట్రాఫిక్ నిబంధనలు పాటించే మరియు ట్రాఫిక్ రద్దీ లేని రహదారులు, కారిడార్ల నిర్మాణంలో విద్యార్థులు కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి మరియు మెరుగైన నగరం, రాష్ట్రం, దేశ నిర్మాణానికి సమిష్టి భాగస్వామ్యం, సమన్వయం ఎంతో అవసరమని తెలిపారు.

సైబరాబాద్ మూవ్స్--2026 అనేది కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదు. ట్రాఫిక్ రద్దీ లేని రవాణా వ్యవస్థ, సురక్షితమైన రహదారులు, మెరుగైన రోడ్డు క్రమశిక్షణ, స్వచ్ఛమైన గాలి మరియు ఆరోగ్యకరమైన పర్యావరణం కోసం చేపట్టిన ఒక ఉద్యమంలి అని వారు స్పష్టం చేశారు.

నగర రవాణా వ్యవస్థలో సానుకూల మార్పులు తీసుకురావడానికి విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ వినూత్న ఆలోచనలు, సూచనలు అందించాలని ప్రోత్సహించారు.

ఈ సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన సందేశం స్పష్టమైనది: నగర ట్రాఫిక్‌లో వారు కేవలం ప్రయాణికులు మాత్రమే కాదు, పట్టణ రవాణా సమస్యల పరిష్కారంలో చురుకైన భాగస్వాములు మరియు కీలక బాధ్యత కలిగిన పౌరులు.

ఈ వర్చువల్ కనెక్ట్ కార్యక్రమాన్ని సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో, ఌజూజ సహకారంతో అమలు చేస్తున్న స్టూడెంట్ మొబిలిటీ ప్రోగ్రామ్‌లిలో భాగంగా నిర్వహించారు. పాఠశాలలు, తల్లిదండ్రులు మరిలాల్ పోలీసులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, విద్యార్థుల రోజువారీ ప్రయాణాలను మరింత సురక్షితంగా, క్రమబద్ధంగా మార్చడం, రహదారి భద్రత, ట్రాఫిక్ రద్దీ ట్రాఫిక్ నిబంధనల అమలుపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.

ఎ-ఎబఎలో జరగనున్న సైబరాబాద్ మూవ్స్--2026లో విద్యార్థులకు కలిగే అవకాశాలు

ఈ కార్యక్రమంలో విద్యార్థులు కింది అంశాలను ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం ఉంటుంది:

- లితమ నగరాన్ని అన్వేషించడం:లి భారీ ఇంటరాక్టివ్ ఫ్లోర్ మ్యాప్‌లపై తమ పాఠశాలలు, ఇళ్లు మరియు నిత్యం ప్రయాణించే మార్గాలను గుర్తించడం.
- లితరగతి గదులకు మించి అభ్యాసం:లి వాస్తవ మ్యాప్‌లు, డేటా మరియు ప్రాంతాల ద్వారా భూగోళశాస్త్రం, గణితం, పౌరశాస్త్రం మరియు పర్యావరణ శాస్త్రాన్ని ఆచరణాత్మకంగా నేర్చుకోవడం.
- రోడ్డు భద్రతపై అవగాహన:లి రహదారిని సురక్షితంగా దాటడం, ఫుట్‌పాత్‌లను సక్రమంగా వినియోగించడం మరియు బాధ్యతాయుతమైన ప్రయాణ విధానాలను తెలుసుకోవడం.
- వినూత్న ఆలోచనల ప్రదర్శన:లి ఇన్నోవేషన్ ఛాలెంజ్‌లో ఉత్తమంగా ఎంపికైన తమ ఆలోచనలు, ప్రాజెక్టులను ప్రదర్శించే అవకాశం పొందడం.
- లినగర నిపుణులతో ముఖాముఖి:లి పోలీస్ సిబ్బంది, పట్టణ ప్రణాళిక నిపుణులు, ఇంజనీర్లు, మెట్రో బస్సు రవాణా విభాగాల సిబ్బందితో పరస్పర చర్చలు జరిపి, భవిష్యత్ కెరీర్ అవకాశాలను తెలుసుకోవాలన్నారు
- లినవంబర్ 20, 2026:లి ఇన్నోవేషన్ ఛాలెంజ్ ప్రతిపాదనలు సమర్పించడానికి చివరి తేదీ.
- లినవంబర్ 26--28, 2026:లి ఎ-ఎబఎలో సైబరాబాద్ మూవ్స్--2026 కార్యక్రమం. సమయం: ఉదయం 9:00 గంటల నుంచి సాయంత్రం 6:00 గంటల వరకు.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మరియు సైబరాబాద్ పోలీస్ విభాగాలు విద్యార్థులు, విద్యాసంస్థలు, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సైబరాబాద్ మూవ్స్--2026లో చురుకుగా పాల్గొని, సురక్షితమైన, స్మార్ట్ మరియు సుస్థిరమైన సైబరాబాద్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చాయి.

అత్తాపూర్ సెక్షన్‌లో ప్రజాబాట కార్యక్రమం నిర్వహించిన ఎ+ఌణజూ డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. ఎన్. నరసింహులు

12 ఫీడర్లలో 'వాక్ అలాంగ్ ది లైన్' సర్వే పూర్తి -- గుర్తించిన లోపాలను తక్షణమే సరిచేయాలని అధికారులకు ఆదేశం

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

వినియోగదారులకు నాణ్యమైన, నిరంతరాయ విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఎ+ఌణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ×ూూ గారి ఆదేశాల మేరకు మంగళవారం హైదరాబాద్ సౌత్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ సెక్షన్‌లో ప్రజాబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.

అత్తాపూర్ సెక్షన్ పరిధిలోని మీరాలం సబ్ డివిజన్, చార్మినార్ డివిజన్‌లో ఉన్న హైదర్‌గూడ కృష్ణానగర్ కాలనీలో 11 కేవీ కృష్ణానగర్ ఫీడర్ పరిధిలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎ+ఌణజూ డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. ఎన్. నరసింహులు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి విద్యుత్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల పనితీరును పరిశీలించారు.

ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ పనులు చేపట్టిన అధికారులు

కార్యక్రమంలో భాగంగా కృష్ణానగర్ 11 కేవీ ఫీడర్‌పై విద్యుత్ లైన్లకు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించారు. అలాగే అడ్వకేట్ పీటీ 100 కేవీఏ డీటీఆర్ వద్ద బర్న్‌అవుట్ అయిన లోడ్ వైర్, హెచ్‌వీ బుష్ రాడ్లను మార్చడంతో పాటు ఎల్‌టీ లైన్‌కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి ట్రాన్స్‌ఫార్మర్ యార్డును పూర్తిగా శుభ్రం చేశారు.

అదేవిధంగా కృష్ణానగర్ కాలనీలోని గిర్ని పీటీ 100 కేవీఏ డీటీఆర్ వద్ద హెచ్‌వీ, ఎల్‌వీ వైపులా కాలిపోయిన బుష్ రాడ్లను మార్చారు. ఎల్‌టీ లైన్‌కు తగులుతున్న చెట్ల కొమ్మలను తొలగించి, పాత డిస్ట్రిబ్యూషన్ బాక్స్ స్థానంలో కొత్త బాక్స్‌ను ఏర్పాటు చేశారు. ట్రాన్స్‌ఫార్మర్ యార్డును శుభ్రపరిచి అవసరమైన నిర్వహణ పనులు పూర్తి చేశారు.12 ఫీడర్లలో వాక్ అలాంగ్ ది లైన్ సర్వే పూర్తిసీఎండీ, డైరెక్టర్ (ఆపరేషన్స్) ఆదేశాల మేరకు అత్తాపూర్ సెక్షన్ పరిధిలోని మొత్తం 12 నంబర్ల 11 కేవీ ఫీడర్లపై పోల్ టు పోల్ 'వాక్ అలాంగ్ ది లైన్' సర్వేను ఏఈ, సిబ్బంది ఇప్పటికే పూర్తి చేశారు.ఈ సర్వే నివేదికలను పరిశీలించిన డైరెక్టర్ (ఆపరేషన్స్) డా. నరసింహులు అధికారులను అభినందించారు. సర్వేలో గుర్తించిన అన్ని లోపాలను తక్షణమే సరిచేయాలని ఆదేశించారు.

అన్ని 11 కేవీ లైన్లలోని ఏబీ స్విచ్‌లు తప్పనిసరిగా పనిచేసే స్థితిలో ఉండాలని, పనిచేయని స్విచ్‌లను వెంటనే మరమ్మతు చేయాలని స్పష్టం చేశారు. అదేవిధంగా డీటీఆర్‌ల వద్ద ఉన్న ఏబీ స్విచ్‌లు కూడా సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. తద్వారా అనవసరమైన విద్యుత్ సరఫరా నిలిపివేతలను (ఌజం) నివారించి వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా అందించవచ్చని తెలిపారు.ఏఈ సమర్పించిన సర్వే నివేదిక ఆధారంగా పనిచేయని డీటీఆర్ ఏబీ స్విచ్‌ల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసేందుకు అక్కడికక్కడే 12 డీటీఆర్‌లను కేటాయించి, పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు.

భారత్ సమ్మిట్‌లో విదేశీ ప్రతినిధి జియాకోమో ఫిలిటెక్ వ్యాఖ్యలపై కరీంనగర్ బిజేపీ ఆగ్రహం - పోలీసు కమిషనర్‌కు ఫిర్యాదు

జియాకోమో ఫిలిటెక్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.
బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం...

కరీంనగర్ నవంబర్ 17 జన తెలంగాణ

హైదరాబాద్‌లో జరిగిన 'భారత్ సమ్మిట్ 2026'లో(విదేశీ రాజకీయ ప్రతినిధి) పార్టీ ఆఫ్ యూరోపియన్ సోషలిస్ట్స్ సెక్రటరీ జనరల్ జీయాకోమో ఫిలిటెక్ చేసిన రాజకీయ ప్రసంగంపై భారతీయ జనతా పార్టీ కరీంనగర్ జిల్లా శాఖ తీవ్ర అభ్యంతరం చేస్తూ , విదేశీ ప్రతినిధిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం రోజున బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం ఆధ్వర్యంలో కరీంనగర్ పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రధానంగా భారత్ సమ్మిట్ లో ఇటలీ విదేశీ ప్రతినిధి జియాకోమో ఫిలిటెక్ ప్రసంగిస్తూ బహిరంగంగా "ఓట్ చోర్, గద్దీ చోడ్" అనే రాజకీయ నినాదాన్ని లేవనెత్తి, దానిని ఇంగ్లీషులో "ఓటు దొంగ, నీ సీటును వదిలి వెళ్ళు" (ఎశీవ్ ష్ట్రఅవట, శ్రీఖుజవ ఎశీబతీ ంఖ్ష్) అని అనువదించారని ఫిర్యాదులో పేర్కొన్నారు.భారత భూభాగంలో జరిగిన కార్యక్రమంలో విదేశీ రాజకీయ సంస్థకు చెందిన సీనియర్ బాధ్యుడు భారత దేశ అంతర్గత రాజకీయ చర్చల్లో జోక్యం చేసుకోవడంపై సరికాదని, జియాకోమో ఫిలిటెక్ కాన్ఫరెన్స్ వీసా, బిజినెస్ వీసా, టూరిస్ట్ వీసానా లేదా ఏ ఇతర కేటగిరీ వీసాపై భారత్‌లోకి ప్రవేశించారనేది నిగ్గుతేల్చాలని కోరారు. సమ్మిట్‌లో ఆయన చేపట్టిన రాజకీయ కార్యకలాపాలు ఆ వీసా నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా లేదా అని తేలాలని డిమాండ్ చేశారు.'ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ యాక్ట్, 2025' కింద వీసా నిబంధనలు, ఇమ్మిగ్రేషన్ చట్టాల ఉల్లంఘనపై విచారణ జరిపి, ఈ కార్యకలాపాలను ఉద్దేశపూర్వకంగా ప్రేరేపించిన, కుట్ర పన్నిన లేదా సహకరించిన సదస్సు నిర్వాహకులు, స్పాన్సర్లు, సమన్వయకర్తలు బాధ్యులపై తగిన చట్టపరమైన, క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోరారు.. సిపిని కలిసిన వారిలో బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ సునీల్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు. గుజ్జ శ్రీనివాసరావు , మాడ వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు గుర్రాల వెంకటరెడ్డి , ఎర్రబెల్లి సంపత్ రావు , నరసింహ రాజు, కోల అశోక్ , పుప్పాల రఘు బిజెపి కిసాన్ మోర్చా , బీజేవైఎం , ఎస్టి , మైనార్టీ మోర్చా అధ్యక్షులు మోతే గంగారెడ్డి , సంఘ నరేష్ , రమావత్ శ్రీనివాస్ న

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 18, 2026

ఎ+ఘ్రాణజూ పరిధిలోని 21 సర్కిళ్లలో ప్రజాబాట కార్యక్రమం విజయవంతం

ప్రజల వద్దకే విద్యుత్ అధికారులు.. క్షేత్రస్థాయిలో విద్యుత్ సమస్యలకు తక్షణ పరిష్కారం

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

ఎ+ఘ్రాణజూ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఘఘా గారి ఆదేశాల మేరకు వినియోగదారులకు మరింత చేరువ కావడం, విద్యుత్ సమస్యలను క్షేత్రస్థాయిలో గుర్తించి తక్షణ పరిష్కారం అందించడమే లక్ష్యంగా మంగళవారం సంస్థ పరిధిలోని 21 సర్కిళ్లలో ప్రజాబాట కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు, డివిజనల్ ఇంజినీర్లు, ఏడీఈలు, ఏఈలు, సబ్ ఇంజినీర్లు, ఇతర సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని వివిధ ప్రాంతాల్లో పర్యటించారు. అధికారులు స్వయంగా వినియోగదారులతో మమేకమై వారి సమస్యలు, సూచనలు, ఫిర్యాదులను స్వీకరించారు.

విద్యుత్ నిర్వహణ పనులకు ప్రత్యేక ప్రాధాన్యత

ప్రజాబాటలో భాగంగా వివిధ ప్రాంతాల్లో 100, 160, 315 కేవీఏ డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్‌ఫార్మర్ల (ఱు=) నిర్వహణ, ట్రాన్స్‌ఫార్మర్ యార్డుల శుభ్రత, చెట్ల కొమ్మలు, తీగల తొలగింపు, వదులుగా ఉన్న విద్యుత్ తీగలకు స్పేసర్ల ఏర్పాటు, దెబ్బతిన్న ఏబీ స్విచ్‌లు, ఎల్‌టీ కేబుళ్లు, ఫ్యూజ్ కటౌట్ల మరమ్మతులు వంటి పనులు చేపట్టారు. పలు ప్రాంతాల్లో కొత్త డీటీఆర్‌లను ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచారు.

అలాగే 33/11 కేవీ సబ్‌స్టేషన్ల నిర్వహణ, విద్యుత్ లైన్ల తనిఖీలు, ఫీడర్లలో అంతరాయాలకు కారణమయ్యే సమస్యల గుర్తింపు, పరిష్కార చర్యలు చేపట్టారు.

వినియోగదారులకు అవగాహన -- అభిప్రాయాల సేకరణ

వినియోగదారులకు యూఎస్ఎల్‌సీ (ఖూాజ) ఛార్జీలు, సోలార్ నెట్ మీటర్లు, స్మార్ట్ మీటర్ల పనితీరు, విద్యుత్ సరఫరా అంతరాయాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. స్మార్ట్ మీటర్ల పనితీరుపై వినియోగదారుల అభిప్రాయాలను కూడా సేకరించారు.

ఉన్నతాధికారుల ప్రత్యక్ష పర్యవేక్షణ

మీరపేట్ సెక్షన్ పరిధిలోని శివగంగ హిల్స్ కాలనీలో నిర్వహించిన బస్తీబాట కార్యక్రమంలో డైరెక్టర్ (కమర్షియల్) పాల్గొని స్థానిక వినియోగదారులతో మాట్లాడారు. అదేవిధంగా పలు ప్రాంతాల్లో చీఫ్ ఇంజినీర్లు, సూపరింటెండింగ్ ఇంజినీర్లు స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి నిర్వహణ పనులను పర్యవేక్షించారు.

నాగర్‌కర్నూల్ సర్కిల్ పరిధిలోని కొండారెడ్డిపల్లిలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల సోలరైజేషన్ పనులను ఉన్నతాధికారులు పరిశీలించారు. అలాగే వివిధ ప్రాంతాల్లో 'వాక్ అలాంగ్ ది లైన్' నిర్వహించి విద్యుత్ లైన్ల పరిస్థితిని, వినియోగదారుల సమస్యలను సమీక్షించారు.

ప్రజల సంతృప్తే లక్ష్యం

ప్రజాబాట కార్యక్రమం ద్వారా విద్యుత్ శాఖ అధికారులు ప్రజల వద్దకు నేరుగా వెళ్లి సమస్యలను గుర్తించడం, అక్కడికక్కడే సాధ్యమైన పరిష్కారాలు చూపించడం, విద్యుత్ మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం ప్రధాన లక్ష్యమని ఎ+ఘ్రాణజూ తెలిపింది.

యాసంగి సీజన్‌లో జిల్లాలో వరి సాగు చేయడానికి పూర్తి నష్టదాయకం -- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

రైతులు తక్కువ నీటి అవసరం గల ఆరుతడి పంటల సాగు వైపు మళ్లేలా విస్తృత అవగాహన కల్పించాలి

ఒక ఎకరం వరి సాగుకు వినియోగించే నీటితో నాలుగు ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయవచ్చు

యాసంగి సాగు ప్రణాళికపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, 2026 నవంబర్ 17: జన తెలంగాణ

యాసంగి పంటల సీజన్‌లో జిల్లాలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకొని రైతులు వరి సాగు చేయకుండా ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేసేలా అధికారులు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించారు.

మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో యాసంగి సాగు ప్రణాళికపై సంబంధిత వ్యవసాయ, ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, ప్రస్తుత యాసంగి పంటల సీజన్‌లో జిల్లాలో ఎట్టి పరిస్థితుల్లోనూ వరి పంట సాగు చేయడానికి వీలు లేదని స్పష్టం చేశారు. వరికి ప్రత్యామ్నాయంగా రైతులు ఆరుతడి పంటలు సాగు చేసేలా క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని, ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

జిల్లాలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న కారణంగా భూగర్భ జలమట్టాలు రోజురోజుకూ తగ్గిపోతున్నాయని, ఎస్ఆర్ఎస్పీలో కూడా నీటిమట్టం తక్కువగా ఉందని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సాగునీటిని విడుదల చేయడం సాధ్యం కాదని, అందుబాటులో ఉన్న నీరు కేవలం తాగునీటి అవసరాలకు మాత్రమే సరిపోతుందని స్పష్టం చేశారు.

రాబోయే రోజుల్లో విద్యుత్ సరఫరాలో కూడా సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి సాగు చేపట్టకుండా ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు అవసరమైన విత్తనాలను ముందుగానే అందుబాటులో ఉంచాలని, క్షేత్రస్థాయిలో రైతులు ఏయే పంటలు సాగు చేస్తున్నారనే వివరాలను సేకరించాలని ఆదేశించారు.

ఆరుతడి పంటలకు సంబంధించిన విత్తనాలు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా మొక్కజొన్న సాగును ప్రోత్సహించాలని సూచించారు. ఒక ఎకరం వరి పంట సాగుకు అవసరమయ్యే నీటితో నాలుగు ఎకరాల మొక్కజొన్న పంటను సాగు చేయవచ్చని, తద్వారా తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలో పంటలు సాగు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు.

రైతులకు నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించి, యాసంగి సాగు ప్రణాళికను పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీనివాస్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రసాద్, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

420 హామీలు గ్యారంటీలు డిక్లరేషన్లతో కాంగ్రెస్ జాతీయ నాయకులు ప్రజలను మభ్యపెట్టారు



...మాజీ మంత్రి జి .జగదీశ్ రెడ్డి .

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

..కాంగ్రెస్ పార్టీ సాధారణ ఎన్నికలకు ముందు కేసీఆర్ చేసిన వాటి కన్నా రెండింతలు ,మూడింతలు ఎక్కువ చేస్తామని చెప్పారు

..స్వర్గమే ఇక్కడికి తెస్తామన్నారు

..420 హామీలు గ్యారంటీలు డిక్లరేషన్లతో కాంగ్రెస్ జాతీయ నాయకులు ప్రజలను మభ్యపెట్టారు అని తెలిపారు

..రైతులను ,యువతను ,బీసీ ,ఎస్సీ ,ఎస్టీలను ,మైనారిటీల ను డిక్లరేషన్లతో మోసం చేశారు

..అఫిడవిట్లు ,బాండ్ పేపర్లు ఇచ్చి మరీ ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు అని

..తులం బంగారం ఇస్తామని ఫించన్ల మొత్తం పెంచుతామని ఎన్నికల సభల్లో ఊదర గొట్టారు

..ఆటో డ్రైవర్లను ,విద్యార్థులను రకరకాల హామీలతో మోసం చేశారు అని పేర్కొన్నారు

..కాలేజీలకు వెళ్లే విద్యార్థినిలకు స్కూటీలు ఇస్తామని చెప్పారు

..రైతు రుణమాఫీ ,రైతు బంధు పై మోసం చేశారు

..ప్రజల ఆశలు నిరాశలు అయ్యాయి ..కలలు కల్లలు అయ్యాయి

..కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు చిత్తు కాగితాల్లాగా చూస్తున్నారు అని

...ఇంత చెత్త పాలనను గతం లో ఎన్నడూ చూడలేదని ప్రజలు అంటున్నారు

..కాంగ్రెస్ పార్టీ ప్రజల గొంతు కోశారనీ ఆగ్రహం వక్తం చేశారు

..రాష్ట్రాన్ని సర్వ నాశనం చేస్తున్నారు

..కేసీఆర్ ఇచ్చిన కరెంటు ,నీళ్లు కూడా ఇవ్వలేకపోతున్నారన్నారు

..కాంగ్రెస్ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేయాల్సిందే

..మూడేళ్ల క్రితం ఇదే రోజు నవంబర్ 17 న కాంగ్రెస్ మేనిఫెస్టో ను విడుదల చేశారు

....తెలంగాణ కు నవంబర్ 17 ను బ్లాక్ డే గా మార్చారు

..మంత్రులు రకరకాలుగా మాట్లాడుతున్నారు అని

..హైదరాబాద్కు మంచి నీటి సమస్య లేదని ఒకడు పంటలు వేసుకువద్దని ఇంకొకడు మాట్లాడుతారు

..అభయ హస్తం భస్మాసుర హస్తం గా మారింది అని ఆరోపించారు

..భస్మాసుర హస్తం గా మారిన కాంగ్రెస్ మేనిఫెస్టోను చింపి చెత్తబుట్టలో వేస్తున్నాం

..కేసీఆర్ మళ్ళీ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు

..డబ్బుల సంపాదనే కాంగ్రెస్ కు ముఖ్యమైంది అని ధ్వజమెత్తారు

..కాంగ్రెస్ భూ స్థాపితం కావడం ఖాయం

..సమ్మకు సారక్క బ్యారేజ్ కు అనుమతి కోసం సీఎం రేవంత్ ,ఉత్తమ్ ఇపుడు ఛత్తీస్ ఘడ్ కు వెళ్తున్నారనీ

..కేసీఆర్ మళ్ళీ సీఎం అయివుంటే ఇప్పటికే ప్రాజెక్టులకు అనుమతి వచ్చి ఉండేది

..ఉత్తమ్ కు ఒక్కడికే హైదరాబాద్లో నీళ్ల కొరత లేదని అనిపితున్నట్టుందన్నారు

..ప్రజల దగ్గరికి వెళితే తెలుస్తుంది

..చంద్రబాబు కు దక్షిణ గా గోదావరి కృష్ణా జలాలు తరలించారనేది నూటికి నూరు పాళ్ళు నిజం అని మండిపడ్డారు

.....మాజీ మంత్రి వి .శ్రీనివాస్ గౌడ్ ....

...కాంగ్రెస్ నేతల మోసాలకు వేరే దేశాల్లోనైతే ఉరి వేసేవారు

...మేనిఫెస్టో అంటే ఐదేళ్లకు అమలు చేసే పత్రం అని గుర్తు చేశారు

..కాంగ్రెస్ నేతలు వందరోజుల్లోనే అన్ని చేస్తామని బాండ్ పేపర్లు రాసిచ్చి ప్రజలను దగా చేశారు

..పతాక స్థాయికి చేరుకున్న తెలంగాణ ను పతనం అంచుకు చేర్చారనీ మండిపడ్డారు

..రాహుల్ గాంధీ మొన్ననే హైదరాబాద్ వచ్చారు

..తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు గుర్తు లేవా ?

..అశోక్ నగర్ లైబ్రరీ కి వెళ్లి రాహుల్ నిరుద్యోగులతో కలిసి ఎందుకు చాయ్ తాగలేదు ?

...అన్ని వర్గాలను మోసం చేసినట్టే ఉద్యోగులను నిరుద్యోగులను మోసం చేశారనీ అన్నారు

...ఇంతగా ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ లాగా దేశం లోనే కాదు ప్రపంచం లో మరొకటి లేదేమో

...సెలవు పెడితే ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేయాలని బెదిరిస్తారా ?

...దమ్ముంటే సస్పెండ్ చేయండి

...కాంగ్రెస్ ప్రభుత్వాన్నే ప్రజలు సస్పెండ్ చేస్తారనీ తెలిపారు

..750 టీఎంసీ ల గోదావరి నీళ్లను ఏపీ కి తరలించారు

..250 టీఎంసీ ల కృష్ణా నీళ్లను ఏపీ కి దారాదత్తం చేశారనీ

..ప్రజలు కాంగ్రెస్ మేనిఫెస్టో ను చింపి వేసి చెత్తబుట్టలో వేయాలని కోరుకుంటున్నారు

..ప్రజలు కోరుకుంటున్నట్టే కాంగ్రెస్ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేస్తున్నాం అని తెలిపారు

..సీపీఎస్ రద్దు కోసం ఉద్యమిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు ,ఉపాధ్యాయులను బెదిరిస్తున్నారు

..దమ్ముంటే జీతం కట్ చేయమనండి అని డిమాండ్ చేశారు

..సీ పీ ఎస్ రద్దు కోసం ఉద్యమిస్తున్న ఉద్యోగులకు బీ ఆర్ ఎస్ అండగా ఉంటుంది

..దొంగ హామీలు ఇచ్చిన కాంగ్రెస్ కు గుణపాఠం తప్పదు

..ప్రజలు కాంగ్రెస్ అంటేనే విసుక్కుంటున్నారు అని

...కే టీ ఆర్ ప్రజల పక్షాన పోరాడుతూ ప్రభుత్వం మెడలు వంచుతున్నారు

.కాంగ్రెస్ మేనిఫెస్టో పై ఊరూరా చర్చపెడుతాం .కాంగ్రెస్ ను వెంటాడుతాం అని పేర్కొన్నారు

....మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్

..ప్రజల పక్షాన పోరాడుతున్న పార్టీ బీ ఆర్ ఎస్

.కే టీ ఆర్ సభలు పెట్టింపుదల్లా ప్రభుత్వం హడావుడి చేసి ప్రజలకు కొంత ఉపశమనం కలిగించే నిర్ణయాలు తీసుకుంటోందన్నారు

..అంబెడ్కర్ బోధించు ,సమీకరించు ,పోరాడు అనే అంబెడ్కర్ సిద్ధాంతాన్ని బీ ఆర్ ఎస్ అక్షరాల అమలు చేస్తోంది అని తెలిపారు

(ఈ ప్రెస్ మీట్ లో మాజీ ఎమ్మెల్యేలు భాస్కర్ రావు ,భూపాల్ రెడ్డి ,మెతుకు ఆనంద్ ,ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ,బీ ఆర్ ఎస్ వి అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు)

త్రీ ఫేజ్ మీటర్ల లభ్యతపై ఎలాంటి అపోహలు, వదంతులు నమ్మవద్దు -- ఎ+ఘ్రాణజూ స్పష్టత

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

రూఫ్‌టాప్ సోలార్ విద్యుత్ కనెక్షన్లకు సంబంధించి త్రీ ఫేజ్ నెట్ మీటర్ల లభ్యతపై వినియోగదారులు, సోలార్ వెండర్లు ఎలాంటి అపోహలు, వదంతులు నమ్మవద్దని ఎ+ఘ్రాణజూ స్పష్టం చేసింది. అవసరమైన మీటర్లు అందుబాటులో ఉన్నాయని, అదనంగా మరిన్ని మీటర్ల సరఫరాకు చర్యలు చేపట్టినట్లు వెల్లడించింది.

ప్రస్తుతం ఎ+ఘ్రాణజూ స్టోర్లలో 200 త్రీ ఫేజ్ మీటర్లు అందుబాటులో ఉన్నాయి. అవసరమైన వినియోగదారులు, సోలార్ వెండర్లు మీటర్ల కోసం తమ వివరాలను, అవసరమైన మీటర్ల సంఖ్యను ఎ+ఘ్రాణజూ పర్చేజ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ణజు) శ్రీనివాస్ గారికి 8712468116 నంబర్ ద్వారా తెలియజేయవచ్చు. అందుబాటులో ఉన్న మీటర్లను అవసరానికి అనుగుణంగా కేటాయించి అందజేయడం జరుగుతుంది.

అదేవిధంగా, అదనంగా ఆర్డర్ చేసిన 1,400 త్రీ ఫేజ్ మీటర్లు ప్రస్తుతం రాజస్థాన్ ఫ్యాక్టరీలో తనిఖీ ప్రక్రియలో ఉన్నాయి. మరో ఐదు నుంచి ఆరు రోజుల్లో ఇవి అందుబాటులోకి రానున్నాయి. దీంతో త్రీ ఫేజ్ మీటర్ల లభ్యత మరింత పెరగనుంది.

అలాగే, ప్రస్తుతం ఎ+ఘ్రాణజూ స్టోర్లలో 8,520 సింగిల్ ఫేజ్ మీటర్లు అందుబాటులో ఉన్నాయి. వినియోగదారులకు, సోలార్ వెండర్లకు మీటర్ల కేటాయింపు, సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎ+ఘ్రాణజూ నిరంతరం పర్యవేక్షిస్తోంది. అవసరమైన మేరకు మీటర్లను సమకూర్చేందుకు తగిన చర్యలు చేపడుతోంది.

కావున, త్రీ ఫేజ్ మీటర్ల కొరత ఉందంటూ ప్రచారంలో ఉన్న అపోహలు, వదంతులను ఎవరూ నమ్మవద్దని ఎ+ఘ్రాణజూ విజ్ఞప్తి చేస్తోంది. మీటర్ల లభ్యతపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అధికారికంగా వెల్లడించే సమాచారాన్ని మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని సంస్థ కోరుతోంది.

మిక్సింగ్ లిక్కర్ గ్యాంగ్ పట్టివేత.. ఇద్దరి అరెస్ట్..

మిక్సింగ్ చేసిన మద్యం 10 బాటిల్లతో పాటు మరో 30 పైగా ఖాళీ బాటిల్ స్వాధీనం.

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

బగ్గా డిక్షనరీలో కొంతకాలంగా పని చేసి, అక్కడ పని మానివేసి క్యాబ్ డ్రైవర్ ముసుగులో మిక్సింగ్ లిక్కర్ అమ్మకాలు సాగిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠాను గ్రేటర్ హైదరాబాద్ డిటిఎఫ్ టీం నరేందర్ సిబ్బంది కలిసి పట్టుకున్నారు.

వివరాల్లోకి వెళితే...

గత ఆరు నెలలుగా వంగలి అశోక్ (43) అనే వ్యక్తి బగ్గా. డిస్టలరీ మద్యం తయారీ పరిశ్రమలో లో పని మానివేసి క్యాబ్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు.

శంషాబాద్ లోని శాతం రాయి ప్రాంతంలో తన ఇంట్లో నే తక్కువ ధరలు కలిగిన చీప్ లిక్కర్ మద్యాన్ని ఖరీదైన మద్యం బాటిళ్లలో మిక్సింగ్ చేసి అమ్మకాలు జరుపుతున్నట్లు ఎక్సైజ్ విచారణలో వెల్లడయింది.

మహమ్మద్ యాకూబ్ పాషా (29) అనే వ్యక్తికి చెందిన స్నాప్ దుకాణంలో ఖరీదైన మద్యం బాటిల్లను తీసుకొని వచ్చి వాటిని శుభ్రంగా కడిగి మూతలను తొలగించి అందులో రూ. 560 విలువచేసే డౌన్ టెన్ అనే చీప్ లిక్కర్ను బాటిళ్లలో నింపుతూ అమ్మకాలు సాగిస్తున్నాడని గ్రేటర్ హైదరాబాద్ ఎక్సైజ్ సూపర్డెంట్ విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు.

చీపులిక్కర్ను ఖరీదైన మద్యం సీసాలో పోసి అధిక ధరలకు అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నాడు.

ఈ విషయాన్ని పసిగట్టిన కానిస్టేబుల్ ధనుంజయ్ సీఐ సమాచారం ఇవ్వడంతో అందరు కలిసి వెళ్లి దాడి చేసి అశోక్ ఇంట్లో పెద్ద మొత్తంలో మిక్సింగ్ బాటిల్లను మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

శంషాబాద్ లోని శాతంబాయి ప్రాంతంలో తన ఇంట్లో దాడులు నిర్వహించగా 10 ఫుల్ బాటిల్లు మిక్సింగ్ చేసిన బాటిల్స్ తో పాటు మరో 30 పైగా ఖాళీ సీసాలను స్వాధీనం చేసుకున్నారు.

మద్యం సీసాలను మహమ్మద్ యాకూబ్ పాషా 29 ఇయర్స్ క్యాబ్ దుకాణం నుంచి తీసుకు వస్తున్నట్లు తెలపడంతో అతన్ని కూడా అరెస్ట్ చేశారు.

ఇలా తక్కువ ధర కలిగినటువంటి మద్యాన్ని ఖరీదైనటువంటి జాన్ వెల్స్ న్ జానీ వాకర్, దివార్స్, 100 పేపర్స్ లాంటి ఖరీదైన బాటిల్లో తక్కువ ధర కలిగినటువంటి మద్యాన్ని నింపి అమ్మకాలు సాగిస్తున్నారు.

ఇ లా చీప్ లిక్కర్ను మిక్సింగ్ చేసి మద్యం బాటిలను స్థానికంగా ఉన్న ఒక పదిమందికి అమ్మకాలు సాగిస్తున్నట్లుగా ఎక్సైజ్ పోలీసులు గుర్తించారు వారిని కూడా అదుపులోకి తీసుకోవాలని విచారించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కేసులో సీఐ నరేందర్ తో పాటు ఎస్సై హనుమంతు నజీర్ పాషా ఇంచార్జ్ సీఐ భరత్ కుమార్ ధనుంజయ్ అభి నై కిషన్ భాస్కర్లు ఉన్నారు.

నిందితులను మిక్సింగ్ మద్యం బాటిల్లను శంషాబాద్ ఎక్సైజ్ స్టేషన్లో అప్పగించినట్లు ఈ ఎస్ విజయ భాస్కర్ గౌడ్ తెలిపారు.

మిక్సింగ్ మద్యం ముఠాను పట్టుకున్నటువంటి డిటిఎఫ్ టీమ్ ను గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ కమిషనర్ ఏ శ్రీనివాసరెడ్డి హైదరాబాద్ ఈ ఎస్ విజయభాస్కర్ గౌడ్లు అభినందించారు.

నవంబర్ 9 నుంచి 4 వారాల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని ప్రారంభించిన జీహెచ్ఎంసీ

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) 09.11.2026 నుండి 05.12.2026 వరకు అన్ని 30 సర్కిళ్లలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించనుంది. ఈ కార్యక్రమం 'ప్రగతి 50 నగరాల' ఫ్రేమ్‌వర్క్ యొక్క కీలక పనితీరు సూచిక (కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ఆధారంగా రూపొందించబడింది. ప్రతి వారానికి ఒక అంశం కేటాయించి, ప్రతి పనిదినానికి ఒక నిర్దిష్ట కార్యాచరణను ప్రణాళిక చేశారు.

రెండవ వారంలోని 8వ రోజు కార్యాచరణ (17.11.2026): జీహెచ్ఎంసీ పరిధిలోని అన్ని 30 సర్కిళ్లలో సీపీసీబీ అధీకృత పోర్టల్‌లో బల్క్ వాగింగ్ గ్రూపుల (దీజె+) నమోదు మరియు నాలుగు-విభాగాల చెత్త విభజనపై అవగాహన మరియు విద్య (×జుజ) కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. భారీ చెత్త ఉత్పత్తిదారులు 56 మందిని గుర్తించారు; సీపీసీబీ పోర్టల్‌లో 6 దీజె+లు నమోదు చేయబడ్డాయి; 4-స్ట్రీమ్ విభజనపై దీజె+కి ×జుజ ఇవ్వబడింది (నం.) 34.

ఏపూరి నరేందర్ కుటుంబాన్ని పరామర్శించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్



హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

డోర్నకల్ మున్సిపాలిటీ కేంద్రంలో ఏపూరి నరేందర్ కుటుంబాన్ని ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ గారు పరామర్శించారు.

ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించి, వారికి ధైర్యం చెప్పారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 18, 2026

రేవంత్ పాలనలో వెంటిలేటర్ పై విద్యావ్యవస్థ

ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయంతో తెలంగాణ విద్యార్థులకు స్థానికత అంశంలో నష్టం జరిగే ప్రమాదం
9 నుంచి 12 తరగతుల వరకు విద్యా సంస్థలకు అనుమతిస్తే ఆంధ్రా విద్యార్థులు అమలాపురంలో అడ్మిషన్ తీసుకొని ఇక్కడ పరీక్ష రాస్తారు
చంద్రబాబు శిష్యుడిగా ఆంధ్రా ప్రజలకు మేలు చేసేలా రేవంత్ రెడ్డి నిర్ణయాలు
పరిపక్వత లేని చిన్న పిల్లాడిలా ఈ ముఖ్యమంత్రి ఇష్టానుసారం నిర్ణయాలు తీసుకుంటున్నాడు
ఇంటర్ బోర్డు రద్దు చేయాలన్న తప్పుడు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి వెంటనే వెనక్కి తీసుకోవాలి
ఒంటెత్తు పోకడలతో ఇంటర్మీడియేట్ బోర్డు రద్దు చేస్తామంటే ఒప్పకోం
తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత
టీఆర్ఎస్ ఆధ్వర్యంలో "ఇంటర్ బోర్డు రద్దు - తెలంగాణ విద్యపై ప్రభావం" అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం

హైదరాబాద్ : నవంబర్ 17 జన తెలంగాణ

రేవంత్ రెడ్డి పాలనలో విద్యావ్యవస్థ వెంటిలేటర్ పైకి వెళ్లిందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల ఆందోళన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పాలనలో ఐసీయూలో ఉన్న విద్యా వ్యవస్థ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మరింత ప్రమాదకర పరిస్థితుల్లోకి వెళ్లిపోయిందన్నారు. ఇంటర్ బోర్డును రద్దు చేయాలన్న నిర్ణయం వెనుక తెలంగాణ విద్యార్థులకు స్థానికత అంశంలో నష్టం చేసే కుటిల యత్నం ఉందని ఉందన్నారు. తన గురువు చంద్రబాబు మెప్పుకోసం ఆంధ్రా ప్రజలకు మేలు చేసేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇంటర్ బోర్డును రద్దు చేసి 9 వ తరగతి నుంచి 12 వ తరగతి వరకు ఆంధ్రా విద్యాసంస్థలకు అనుమతిచ్చే పని చేస్తున్నారన్నారు. దీని కారణంగా ఆంధ్రా విద్యాసంస్థల్లో అమలాపురంలో అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులు హైదరాబాద్ లో పరీక్ష రాసి లోకల్ గా చెలామణి అయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. "ఇంటర్ బోర్డు రద్దు - తెలంగాణ విద్యపై ప్రభావం" అనే అంశంపై టీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమాజి గూడలోని ఓ హోటల్ లో మంగళవారం రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కవిత ప్రారంభ, ముగింపు ప్రసంగం చేస్తూ ఇంటర్ బోర్డు రద్దు అనే తప్పుడు నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే వెనక్కి తీసుకోవాలని హెచ్చరించారు. ఈ నిర్ణయం కారణంగా ఏ రకంగానూ తెలంగాణ విద్యార్థులకు మేలు జరిగే అవకాశం లేదన్నారు. ఏదైనా సంస్కరణగానీ, మార్పు గానీ చేయాల్సినప్పుడు దానికి ప్రూవ్డ్ ఎవిడెన్స్ అనేది ఉండాలన్నారు. ఇంటర్ బోర్డును విద్యాశాఖలో విలీనం చేయటమనేది విఫల ప్రయోగమని ఏపీ చేసిన ప్రయోగం ద్వారా మనకు స్పష్టమైందని గుర్తుచేశారు. అయిన సరే ఇంటర్ బోర్డు రద్దు చేయాలని నిర్ణయించటమంటే అది ఎవరికీ మేలు చేసేందుకనీ ఆమె ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు మేలు చేసి ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులను చదువుకు దూరం చేస్తారా అని మండిపడ్డారు.

రేవంత్ రెడ్డివి పరిపక్వత లేని నిర్ణయాలు

విద్యారంగంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపక్వత లేని చిన్న పిల్లల మాదిరిగా నిర్ణయాలు తీసుకుంటున్నాడని కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. గతేడాదే ఇంటర్ బోర్డును రద్దు చేస్తున్నామని ముఖ్యమంత్రి ప్రకటించాక..అడ్మిషన్లు తీసుకుంటున్నామని ఐఏఎస్ అధికారులు ప్రకటించారని గుర్తు చేశారు. ఐఏఎస్ అధికారులతో ముఖ్యమంత్రికి సఖ్యత లేని భయంకరమైన పాలన రాష్ట్రంలో సాగుతుందన్నారు. అడ్మిషన్లు మొదలయ్యాక ఇక ఇంటర్ బోర్డు రద్దు నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని భావించామని కానీ మళ్లీ బోర్డును రద్దు చేస్తామని చెబుతున్నారన్నారు. ఇది కొన్ని లక్షల మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయమని..ఇలాంటి అంశంలో ఎవరితో చర్చించి నిర్ణయం ప్రకటించారో చెప్పాలని ప్రశ్నించారు. అఖిలపక్షం, లెక్చరర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు ఇలా ఎవరితో చర్చించాక ఈ నిర్ణయం తీసుకున్నారని ముఖ్యమంత్రిని నిలదీశారు. ముందు ప్రభుత్వ స్కూళ్లలో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు.



ఇంటర్ బోర్డు ను రద్దు చేస్తే జూనియర్ లెక్చరర్లు, కాలేజ్ ల పరిస్థితి ఏంటనీ ప్రశ్నించారు.

బీఆర్ఎస్ వెంటిలేటర్ పై పెడితే... కాంగ్రెస్ ఏసీయూలోకి తెచ్చింది

తెలంగాణ విద్యావ్యవస్థను బీఆర్ఎస్ వెంటిలేటర్ పై పెడితే కాంగ్రెస్ ఐసీయూలోకి తెచ్చిందని కవిత అన్నారు. విద్యా రంగానికి సంబంధించి ముఖ్యమంత్రి అత్యంత నిర్లక్ష్యంగా, నాన్ సీరియస్ గా ఉన్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటర్ బోర్డు రద్దుకు డ్రాప్ ఔట్లే ప్రధాన కారణమని ఆయన చెబుతున్నారని..కానీ ఆయన చెప్పిన లెక్కలన్నీ అబద్దాలన్నారు. మన దగ్గర డ్రాప్ ఔట్లు చాలా తక్కువ అన్నారు. డ్రాప్ ఔట్లు జరిగితే అది ప్రభుత్వం తప్పు..కనున దాన్ని సరిదిద్దుకోవాలన్నారు. అంతేకానీ ఆ పేరు చెప్పి ఇంటర్ బోర్డును రద్దు చేస్తామని చెప్పటం సరికాదన్నారు. ఈ అంశానికి సంబంధించి బిల్లు పెట్టాలని ప్రభుత్వం భావిస్తే కచ్చితంగా పబ్లిక్ హియరింగ్ నిర్వహించాల్సిందేనని డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో బిల్లు డ్రాఫ్ట్ ను అందుబాటులో ఉంచాల్సిందేనన్నారు. నాకు హిట్లర్ ఆదర్శం నేను అలా చేయనంటే..మాకు చాకలి ఐలమ్మ ఆదర్శమని చెప్పారు. ముఖ్యమంత్రి తీసుకునే ప్రజా వ్యతిరేక నిర్ణయాలను ఐక్య పోరాటాలు చేసైనా అడ్డుకుంటామన్నారు. తెలంగాణలో విద్య అందరికీ దక్కాలన్నదే తమ పార్టీ సంకల్పమని ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ విద్యారంగాన్ని తాము కాపాడుకుంటామన్నారు. అడ్మినిస్ట్రేషన్ రిఫార్మ్ నే ఎడ్యుకేషనల్ రిఫార్మ్ గా భావించవద్దన్నారు. నిజంగానే ఇంటర్ బోర్డును విద్యాశాఖలో కలుపాలనుకుంటే కేరళను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. పదేళ్ల పాటు అవసరమైన నిధులు కేటాయిస్తూ దశల వారీగా ఈ నిర్ణయాన్ని వాళ్లు అమలు చేశారని చెప్పారు. అదే తరహాలో అందరూ స్టేక్ హోల్డర్స్ తో మాట్లాడిన తర్వాత ఏకాభిప్రాయం వస్తే 3 నుంచి పదేళ్లలో నిర్ణయాన్ని అమలు చేయాలన్నారు. అంతేగానీ ఒంటెద్దు పోకడతో ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటే ఊరుకోమని హెచ్చరించారు.

అనుమానాలు నివృత్తి చేయాలి- కె. శ్రీనివాస్, సీనియర్ ఎడిటర్

ఇంటర్ బోర్డు రద్దు చేస్తామని ప్రభుత్వం చెబుతున్న దాంట్లో చాలా అనుమానాలున్నాయని సీనియర్ ఎడిటర్ కె. శ్రీనివాస్ అన్నారు. ఇంటర్ బోర్డు రద్దు కారణంగా తలెత్తే స్థానికత అంశంతో పాటు పదో తరగతికి ఉండే ప్రాధాన్యాన్ని తగ్గిస్తారా అని ఆయన ప్రశ్నించారు. 50 ఏళ్లుగా కొనసాగుతున్న విధానాన్ని మార్చాలంటే విస్తృత స్థాయిలో చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. ఈ అనుమానాలకు సమాధానం చెప్పకుండా ఇంటర్ బోర్డును రద్దు చేస్తామంటే అంగీకరించేది లేదన్నారు.

పబ్లిక్ పాలసీ ఎవిడెన్స్ బేస్డ్ గా ఉండాలి- ప్రొఫెసర్ కె. నాగేశ్వర్

ఏదైనా పబ్లిక్ పాలసీ అంటే కచ్చితంగా అది ఎవిడెన్స్ బేస్డ్ గా ఉండాలని ప్రొఫెసర్ కె. నాగేశ్వర్ అన్నారు. కానీ ఇంటర్ బోర్డు రద్దు కారణంగా ఏం లాభం జరుగుతుందన్నది ప్రభుత్వం చెప్పలేకపోతోందన్నారు. జాతీయ విధానంలో ఉంది కనుక మనం కూడా అలాగే కొనసాగిద్దామనే విధానం సరికాదని చెప్పారు. ఇంటర్ బోర్డు రద్దు కారణంగా విద్యార్థులకు లాభమా? నష్టమా అన్నది ప్రభుత్వం చెప్పాలన్నారు. ఈ నిర్ణయం కారణంగా ప్రభావితమయ్యే జూనియర్ లెక్చరర్లు, పాలిటెక్నిక్ విద్యార్థుల పరిస్థితి ఏంటనీ ప్రశ్నించారు. ఇంత పెద్ద నిర్ణయం తీసుకునే ముందు కచ్చితంగా స్టేక్ హోల్డర్లతో చర్చించి నిర్ణయాలు ప్రకటించాలన్నారు.

పీవీ తెచ్చిన విధానాన్ని రద్దు చేయాలనే- మధుసూదన్ రెడ్డి ఇంటర్ విద్య జేఏసీ ఛైర్మన్

ఇంటర్ బోర్డు రద్దు కారణంగా ప్రయోజనం ఏంటన్నది ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం సాధికారికంగా చెప్పలేదని ఇంటర్ విద్య జేఏసీ ఛైర్మన్ మధు సూదన్ రెడ్డి మండిపడ్డారు. కేవలం మాజీ ప్రధాని పీవీ నర్సింహా రావు ఈ విధానాన్ని తెచ్చారని..ఆయన ఆనవాళ్లు ఉండవద్దనే ఉద్దేశంతో మాత్రమే ఇలా చేస్తున్నట్లు అనిపిస్తుందని చెప్పారు. అసలు ఈ ప్రభుత్వానికి విద్య విధానం పై ఒక దిశ, దశ ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. దేశంలో ఇంటర్మీడియేట్ విధానం తెలంగాణ, ఏపీల్లోనే ఉందంటూ ముఖ్యమంత్రి అబద్దాలు చెప్పారన్నారు. చాలా రాష్ట్రాల్లో ఇప్పటికీ ఇంటర్మీడియేట్ విద్యా విధానం ఉందన్నారు. అత్యంత కీలకమైన ఈ అంశంపై మరోసారి ఆలోచించి అందరితో చర్చించాకే ముందుకు వెళ్లాలని సూచించారు.

డైవర్షన్ రాజకీయాల కోసమే- పాపిరెడ్డి, ఉన్నత విద్యా మండలి మాజీ ఛైర్మన్

ప్రభుత్వం పై పెరిగిన వ్యతిరేకత నుంచి తప్పించుకునేందుకే ఇలాంటి సున్నితమైన అంశాన్ని ముఖ్యమంత్రి డైవర్షన్ రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ఉన్నత విద్యా మండలి మాజీ ఛైర్మన్ పాపిరెడ్డి అన్నారు. లేదంటే ఒక్క ఏడాది లో ఇంటర్ బోర్డు రద్దు చేసి విద్యాశాఖలో కలపటం ఎలా సాధ్యమని ప్రశ్నించారు. ఏడాదిలో ఇంటర్ బోర్డును రద్దు చేస్తే కచ్చితంగా అది సంక్షోభంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ విషయంలో విస్తృత స్థాయిలో చర్చలు జరిగిన తర్వాత నిర్ణయం తీసుకోవాలన్నారు.

మహేందర్ రెడ్డి, కనిష్క కోచింగ్ అకాడమీ ఛైర్మన్

విద్య అనేది ప్రభుత్వానికి సంబంధించిన సామాజిక బాధ్యత అని కనిష్క కోచింగ్ అకాడమీ ఛైర్మన్ మహేందర్ రెడ్డి చెప్పారు. కానీ ఈ ప్రభుత్వాలు మాత్రం నెమ్మదిగా ఆ బాధ్యతను తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. ఇప్పటికే ఇంటర్ విద్యను కార్పొరేటీకరణ చేసేశారన్నారు. ఇప్పుడు ప్రాథమిక, సెకండరీ విద్యను కూడా వాళ్లపరం చేసే విధంగా ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటున్నారన ఆందోళన వ్యక్తం చేశారు. కార్పొరేట్ పరమైన ఇంటర్ బోర్డును ఉంచిన తీసేసిన ప్రయోజనం ఏమీ లేదన్నారు. ముందు కార్పొరేట్ చేతిలో బందీ అయిన ఇంటర్ విద్యను ప్రభుత్వం అధీనంలోకి తెచ్చినప్పుడే మంచి జరుగుతుందన్నారు.

ఇంటర్ బోర్డు విషయంలో ప్రభుత్వం అందరూ స్టేక్ హోల్డర్లతో చర్చలు జరిపాక నిర్ణయం తీసుకోవాలని రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న వక్తలు కోరారు. సమావేశంలో అశోక్ రెడ్డి, ఎస్ఎఫ్ఐ, శివరాత్రి యాదగిరి, ట్రస్మా ప్రెసిడెంట్, ఎస్. నాగేశ్వర్, జార్జ్ రెడ్డి పీడీఎస్ యూ, విజయ్, పీడీఎస్ యూ స్టేట్ జనరల్ సెక్రటరీ, శ్రీనివాస్ రెడ్డి, ట్రస్మా ప్రెసిడెంట్, మధుసూదన్, ట్రస్మా ఛైర్మన్, సాయికుమార్, టీఎస్కేవీ, వెంకట్ సాయినాథ్, హైదరాబాద్ స్కూల్ పేరెంట్స్ అసోసియేషన్, రాజ్ కమల్, ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీ, సురేష్ బాబు, సీనియర్ జర్నలిస్ట్, కృష్ణలత, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ అసోసియేషన్, రవి, యూఎస్ఎఫ్ఐ ప్రెసిడెంట్, మోహన్ కుమార్, ట్రస్మా స్టేట్ ప్రతినిధి, రంజిత్, రిపబ్లికన్ స్టూడెంట్ ఫెడరేషన్, ఝాన్సీ లు ప్రసంగించి తమ అభిప్రాయాలు తెలిపారు.

ముఖ్యమంత్రి సూచనలతో...మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారి ఆహ్వానం మేరకు ఈనెల 19న హైదరాబాద్ కు కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

రాష్ట్ర ప్రభుత్వం(రోడ్లు భవనాలు శాఖ) అధ్వర్యంలో ఈనెల 19 నుండి 22 వరకు హైదరాబాద్ లో హైటెక్స్ వేదికగా జరిగే "ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్" సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొననున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

19 నాడు ఉదయం 11:30 గంటలకు..రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,రోడ్లు భవనాలు శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలువురు కేంద్ర మంత్రులతో కలిసి లి"ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్" ప్రారంభించనున్న కేంద్ర రోడ్డు రవాణా,జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ.

ఇండియన్ రోడ్స్ కాంగ్రెస్ సదస్సు ముఖ్య ఉద్దేశం పై కీలక ప్రసంగం..తెలంగాణ ప్రాజెక్టుల పై కీలక ప్రకటనలు చేయనున్న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ

మధ్యాహ్నం 1 గంటలకు "తెలంగాణ రాష్ట్ర నేషనల్ హైవే" రోడ్స్ పురోగతిపై ప్రత్యేకంగా సమీక్షించనున్న కేంద్రమంత్రి

హెచ్ఎండీఏ ఆధ్వర్యంలో హుడా హైట్స్, నియోపోలిస్, మూసాపేట్ భూముల ఈ-వేలానికి సంబంధించి ప్రీ-బిడ్ సమావేశం విజయవంతం

హైదరాబాద్, నవంబర్ 17, జన తెలంగాణ

హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (ఎవీణూ) ఆధ్వర్యంలో హుడా హైట్స్, నియోపోలిస్ మరియు మూసాపేట్ ప్రాంతాల్లోని విలువైన భూముల ఈ-వేలానికి సంబంధించి నేడు హైదరాబాద్‌లోని రాయదుర్గ్ టి-హబ్‌లో ప్రీ-బిడ్ సమావేశం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ఆశాజనకంగా పలువురు ఆసక్తిగల బిడ్డర్లు హాజరయ్యారు.

ఈ సమావేశంలో హెచ్ఎండీఏ అధికారులతో పాటు ఎంఎస్‌టీసీ (మీూజ) అధికారులు మరియు కేపీఎంజీ (ఖూవీ+) ట్రాన్సాక్షన్ అడ్వైజర్లు పాల్గొన్నారు.

కేపీఎంజీ ట్రాన్సాక్షన్ అడ్వైజర్లు ఆయా భూముల వ్యూహాత్మక ప్రదేశాలు, రవాణా సదుపాయాలు, పరిసర ప్రాంతాల్లోని మౌలిక సదుపాయాలు మరియు అభివృద్ధి చెందుతున్న ప్రాజెక్టుల గురించి వివరించారు. ఎంఎస్‌టీసీ అధికారులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ, బిడ్డింగ్ విధానాలు మరియు ఈ-వేలంలో పాల్గొనేందుకు సంబంధించిన ముఖ్యమైన అంశాలను వివరించారు.

ఆసక్తిగల బిడ్డర్లు భూముల వివరాలు, మౌలిక సదుపాయాల స్థితిగతులు, ఎర్నెస్ట్ మనీ డిపాజిట్ (జువీణ) చెల్లింపు, వర్తించే అభివృద్ధి నిబంధనలు మరియు వేలానికి సంబంధించిన ఇతర విధివిధానాలపై అడిగిన సందేహాలను హెచ్ఎండీఏ అధికారులు నివృత్తి చేశారు.

రానున్న ఈ-వేలాల షెడ్యూల్ వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

హుడా హైట్స్: 25 నవంబర్ 2026 (ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు) -- 8 ప్లాట్లు.

నియోపోలిస్: 27 నవంబర్ 2026 (ఉదయం 11:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకు) -- 4.59 ఎకరాలు.

మూసాపేట్: 27 నవంబర్ 2026 (మధ్యాహ్నం 3:00 గంటల నుండి సాయంత్రం 6:00 గంటల వరకు) -- 3.15 ఎకరాలు.

ఈ-వేలాలకు సంబంధించిన మరిన్ని వివరాలు మరియు పాల్గొనే విధివిధానాల కోసం ఆసక్తిగల బిడ్డర్లు హెచ్ఎండీఏ అధికారిక వెబ్‌సైట్ ఽఽఽ.స్ర్తశీఒ.ఱఅ ను సందర్శించవచ్చు లేదా హెచ్ఎండీఏ హెల్ప్‌లైన్ నంబర్ 7416835522 ను సంప్రదించవచ్చు.

'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' అమలుపై +ఎవీజ కమిషనర్ సమీక్ష

హైదరాబాద్, నవంబర్ 17, జన తెలంగాణ



గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (+ఎవీజ) కమిషనర్ ఆర్.వి. కర్ణన్, ×ూూ, మంగళవారం +ఎవీజ ప్రధాన కార్యాలయంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ప్రియాంక అల, ×ూూతో కలిసి 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' (×ఖజీధ్రీ)పై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్లు పి. ఉదయ్ కుమార్, ×ూూ సంతోష్, ×ూూ లతో పాటు, అన్ని జోనల్ కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లు మరియు ప్రాజెక్ట్ అధికారులు (గ్రూం) పాల్గొన్నారు.

సమావేశంలో, +ఎవీజ పరిధిలోని అర్హులైన కుటుంబాలన్నింటినీ ఈ పథకం పరిధిలోకి తీసుకువచ్చేందుకు అవసరమైన అమలు వ్యూహం, నమోదు ప్రక్రియ మరియు క్షేత్రస్థాయి ఏర్పాట్లపై అధికారులు చర్చించారు. పథకాన్ని సమర్థవంతంగా, నిర్దేశిత సమయంలో అమలు చేసేందుకు సంబంధిత శాఖలు మరియు క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ నొక్కి చెప్పారు.

'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' (×ఖజీధ్రీ) ద్వారా అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ?5 లక్షల జీవిత బీమా కల్పించి, వారికి ఆర్థిక భద్రత మరియు సామాజిక రక్షణ కల్పించడం ఈ పథకం ఉద్దేశ్యం. నమోదు సమయంలో 18 నుండి 59 ఏళ్ల మధ్య వయస్సు ఉండి, కుటుంబానికి ఆదాయాన్ని సమకూర్చే వ్యక్తి ఈ బీమాకు అర్హులు.

నిర్దేశిత పట్టణ వార్డులు మరియు ప్రాంతాలలో నమోదు శిబిరాలను (వఅతీశీశ్రీఎవత్ ఘ్ఘుఎజూం) నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కమిషనర్ జోనల్ కమిషనర్లను, డిప్యూటీ కమిషనర్లను మరియు ప్రాజెక్ట్ అధికారులను ఆదేశించారు. నమోదు ప్రక్రియ సజావుగా సాగేలా డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హెల్ప్ డెస్క్ సిబ్బందితో సహా తగినంత మంది సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఈ పథకం గురించి, దానికి అవసరమైన పత్రాలు నమోదు ప్రక్రియల గురించి పౌరులకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు మరియు ఇతర బలహీన వర్గాలకు ప్రత్యేక సహాయం అందించాలని సూచించారు. కుటుంబ వివరాలు, బీమా పొందే వ్యక్తి మరియు నామినీ సమాచారాన్ని ఖచ్చితంగా ధృవీకరించాలని, ఒకే వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువసార్లు నమోదు (ఎబజూశ్రీఅఘ్ఘవ తీవస్త్రఅం–తీఘ్ఘఅశీఅం) జరగకుండా చూడాలని, అలాగే ఫిర్యాదులను మరియు డేటాలో ఏవైనా తేడాలు ఉంటే వెంటనే పరిష్కరించాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు.

ఈ ముఖ్యమైన సామాజిక భద్రతా పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రయోజనం అందేలా, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుని పనిచేయాలని క్షేత్రస్థాయి అధికారులందరికీ కమిషనర్ సూచించారు.

అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

అమరచింత మండలంలో 455 మందికి చేయూత పింఛన్ మంజూరు పత్రాలు, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ
మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం: మంత్రి వాకిటి శ్రీహరి

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

అర్హులైన ప్రతి పేదవాడికి పార్టీలు, కుల మతాలకతీతంగా సంక్షేమ పథకాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర క్రీడా, పాడి పరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక, మత్స్య, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అమరచింత మండలంలో కొత్తగా మంజూరైన 455 చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను మంత్రి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ....

గత ప్రభుత్వ హయాంలో ఒక్క కొత్త పింఛన్ కూడా మంజూరు చేయలేదని, పేదలకు కొత్త ఇళ్లు సైతం మంజూరు చేయలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన ప్రతీ పేదవాడికి పార్టీలు, కుల మతాలు చూడకుండా పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, ఇది కాంగ్రెస్ ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు.

మహిళలు మౌనంగా ఉండకుండా వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా మాట్లాడాలని సూచించారు. మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకుల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల నిర్వహణ వంటి అవకాశాలను కల్పిస్తున్నామని మంత్రి వెల్లడించారు . కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల చెక్కులను మహిళలకే అందిస్తున్నామని వివరించారు.

రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యమని, మహిళా సంఘాలు కోరిన వెంటనే 20 లక్షల వరకు రుణాలు బ్యాంకుల ద్వారా మంజూరవుతున్నాయని తెలిపారు.



మహిళలు అన్ని విషయాలపై అవగాహన పెంచుకొని, తప్పుడు ప్రచారాలను ధైర్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, రైతులు ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. కరువు పరిస్థితుల్లోనూ పేదలకు రేషన్ షాపుల ద్వారా ప్రతి నెలా ఆరు కిలోల సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

మక్తల్ నియోజకవర్గంలో గతంలోనూ, ప్రస్తుతం కూడా గ్రామీణ రహదారుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం విశేష కృషి చేసిందని మంత్రి పేర్కొన్నారు. ఇల్లు, వాడ, గ్రామం అభివృద్ధి చెందితే రాష్ట్రం, తద్వారా దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.

అమరచింత పట్టణం రూపురేఖలు మారేలా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఇచ్చిన మాట ప్రకారం అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేసిన తర్వాతే మళ్లీ ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని మంత్రి స్పష్టం చేశారు.

బీడీ కార్మికులు, చేనేత కార్మికులు, గీత కార్మికులతో పాటు కిడ్నీ వ్యాధిగ్రస్తులు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి సైతం పింఛన్లు అందిస్తున్న ఘనత ప్రజా ప్రభుత్వానిదని మంత్రి తెలిపారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని...చేతల ప్రభుత్వమన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమం, అభివృద్ధిని జోడేద్దుల్లాగా సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 18, 2026

భారత్ వ్యతిరేక సమ్మిట్ నిర్వహించినందుకు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలి.

హైదరాబాద్ నవంబర్ 17 జన తెలంగాణ

హైదరాబాద్‌లో నవంబర్ 13, 14 తేదీల్లో జరిగిన 'భారత్ సమ్మిట్ 2026' వేదికపై యూరోపియన్ సోషలిస్ట్స్ పార్టీ (గ్రూపు) సెక్రటరీ జనరల్, ఇటలీ నేత జియాకోమో ఫిలిబెక్ "ఓట్ చోర్ – గద్దీ చోడ్" అంటూ నినాదాలు చేయడం మన భారతదేశ సార్వభౌమాధికారానికి, ప్రతిష్టకు భంగం కలిగించే చర్యనే. అని మండిపడ్డారు

ఒక విదేశీ నేతచే మన దేశాన్ని తిట్టించిన ఈ దుర్మార్గపు చర్య వెనకున్న మాస్టర్ మైండ్ సీఎం రేవంత్ రెడ్డినే. ఇటలీ నేత ఫిలిబెక్ మాట్లాడిన అంశాల స్క్రిప్టు రైటర్ కూడా సీఎం రేవంత్ రెడ్డినే. ప్రపంచ దేశాల్లో భారత ప్రతిష్టను దిగజార్చే కుట్రలకు పాల్పడిన సీఎం రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీలు ముమ్మాటికీ దేశ ద్రోహులే. అని ఆరోపించారు

ఇటలీ మూలాలున్న రాహుల్ గాంధీ, తన అమ్మ సోనియా పుట్టిన దేశమైన ఇటలీ నుంచి ఒక పనికిమాలిన నేతను పిలిపించి, తనను ప్రతిపక్షనేతగా ఎన్నుకున్న వ్యవస్థను దూషించేలా మాట్లాడించడం సిగ్గుచేటు. వరుసగా మూడు లోకసభ ఎన్నికల్లో కాంగ్రెసు ఓటమి పాలవడం, రాష్ట్రాల్లోనూ కాంగ్రెసు గెలవలేకపోవడంతో పూర్తిగా ఫ్రస్టేషనుకు గురైన రాహుల్ గాంధీ మతి స్థిమితం కోల్పోయి, సొంత దేశానికే వ్యతిరేకంగా వ్యవహరిస్తున్నారు. అని అన్నారు

ఒక విదేశీ నేత మన దేశాన్ని దూషిస్తుంటే, పక్కనే ఉన్న రాహుల్ గాంధీ వారించాల్సింది పోయి చప్పట్లు కొట్టి ప్రోత్సహించడం ముమ్మాటికీ దేశ వ్యతిరేక చర్యనే. ఇలాంటి మతిలేని చర్యతో రాహుల్ గాంధీ అసలు రాజకీయాలకు పనికిరాడని నిరూపితమైంది. అని తెలిపారు

భారత అంతర్గత రాజకీయాల్లో విదేశీయుల జోక్యాన్ని కాంగ్రెస్ ప్రోత్సహిస్తోందనడానికి, ఆ పార్టీ నిర్వహించిన 'భారత్ సమ్మిట్ 2026' నిదర్శనం. అని భారత ఎన్నికల సంఘం పనితీరును, ప్రజా తీర్పును ఒక విదేశీ నాయకుడు భారత గడ్డపై నుంచే హేళన చేస్తుంటే అడ్డుకోకుండా స్వాగతించిన సదస్సు నిర్వాహకులపై దేశద్రోహ కేసులు పెట్టాలి. విదేశీ శక్తుల సహకారంతో దేశ ప్రజాస్వామ్యాన్ని అప్రతిష్టపాలు చేసేందుకు సదస్సు నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చర్యలు 'దేశద్రోహం' కిందకే వస్తాయి. అని గుర్తు చేశారు

ఇటలీ నేత జియాకోమో ఫిలిబెక్ 'కాన్బరెన్స్ వీసా'పై భారత్‌కు వచ్చి, నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ వ్యాఖ్యలు చేసారు. ఫారినర్స్ యాక్ట్ ప్రకారం ఆయన వీసా రద్దు చేసి, దేశం నుంచి బహిష్కరించాలని అన్నారు (ణవజూశీతీఖ్‌అశీఅ), భవిష్యత్తులో భారత్‌లోకి రాకుండా బ్లాక్‌లిస్ట్ చేయాలని ఇప్పటికే రాంచందర్ రావు డీజీపీకి ఫిర్యాదు చేశారన్నారు

ఎల్ నినో ప్రభావంతో తెలంగాణలో కరువు తాండవం చేస్తుంటే, పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు పరిహారం ఇవ్వకుండా ముఖం చాటేసిన సీఎం రేవంత్ రెడ్డి, తన సీఎం సీటును కాపాడుకోవడానికి, రాహుల్ గాంధీ మెప్పు పొందడానికి ఈ సదస్సు కోసం రాష్ట్ర ఖజానా నుంచి రూ.100 కోట్లు ఖర్చు చేయడం ముమ్మాటికీ అధికార దుర్వినియోగమే. నిధుల దుర్వినియోగమే. అని మండిపడ్డారు

ప్రజావసరాల గురించి పట్టింపులేని సీఎం రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి పదవికి అనర్హుడు. తెలంగాణ ప్రజలకు సేవ చేయాల్సిన సీఎం రేవంత్ రెడ్డి, తన బాధ్యతను విస్మరించి రాహుల్ గాంధీకి గులాం గిరి చేస్తున్నారు. రోజు రోజుకూ ప్రజల్లో పలుచన అవుతున్న రాహుల్ గాంధీకి ఎలాగైన ఇమేజ్ పెంచే కార్యక్రమం చేపట్టాలనే అజెండాతోనే సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ నిధులతో భారత్ సమ్మిట్ ను నిర్వహించారనీ మండిపడ్డారు కానీ అక్కడ జరిగింది 'రాహుల్ రీలాంచ్ ఈవెంట్' అని సోషల్ మీడియాలో కామెంట్స్ వెల్లువెత్తాయి.

రాహుల్ గాంధీ మెప్పు కోసం ఇప్పటి వరకు రెండు సార్లు రూ.వంద కోట్ల చొప్పున భారత్ సమ్మిట్ సదస్సులను నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి 2024 లోకసభ ఎన్నికలు, ఆ తర్వాత గత మూడేళ్లలో వివిధ రాష్ట్రాల్లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం రాహుల్ గాంధీకి ఏటా రూ.వెయ్యి కోట్ల చొప్పున ఇప్పటి వరకు రూ.మూడు వేల కోట్లు ముట్టజెప్పారని కాంగ్రెసు నేతలే మాట్లాడుకుంటున్నారు. అని పేర్కొన్నారు

అసలు అది భారత్ సమ్మిట్ కాదు, 'యాంటీ–భారత్ సమ్మిట్', 'భారత్ వ్యతిరేక సదస్సు'. గత కొంత కాలంగా కాంగ్రెసు పార్టీ, భారత వ్యతిరేక విదేశీ శక్తులకు తొత్తుగా వ్యవహరిస్తోంది. బిలియనీర్ జార్జ్ సోరోస్ నిధులతో నడిచే సంస్థలకు 'టూల్‌కిట్' (ఽశీశీశ్రీఎఅ)గా కాంగ్రెసు వ్యవహరిస్తూ, భారత్ సమ్మిట్ లాంటి సదస్సులను నిర్వహిస్తూ, భారత వ్యతిరేక విదేశీ నేతలచే మాట్లాడిస్తూ, దేశంలో అస్థిరతను సృష్టించే కుట్రలకు పాల్పడుతోందనీ ఆగ్రహం వ్యక్తం చేశారు

తాము నిర్వహించిన భారత్ సమ్మిట్ లో ఇటలీ నేత జియాకోమో ఫిలిబెక్ చేసిన దేశ వ్యతిరేక వ్యాఖ్యలపై సీఎం రేవంత్ రెడ్డి, లోకసభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు జరిగిన భారీ తప్పిదానికి దేశ ప్రజలకు వారిద్దరు క్షమాపణలు చెప్పాలి. 'కాన్బరెన్స్ వీసా'పై భారత్‌కు వచ్చి, నిబంధనలకు విరుద్ధంగా రాజకీయ వ్యాఖ్యలు చేసిన ఇటలీ నేత ఫిలిబెక్, ఫారినర్స్ యాక్ట్ ప్రకారం ఆయన వీసా రద్దు చేసి, దేశం నుంచి బహిష్కరించాలని (ణవజూశీతీఖ్‌అశీఅ), భవిష్యత్తులో భారత్‌లోకి రాకుండా బ్లాక్‌లిస్ట్ చేయాలని ఇప్పటికే రాంచందర్ రావు ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాల్సిందిగా డీజీపీకి ఆదేశాలు ఇవ్వాలి. అని అన్నారు ఇటలీ నేత ఫిలిబెక్ పై చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత కేంద్ర ప్రభుత్వ సంస్థలకు కూడా సీఎం రేవంత్ రెడ్డి లేఖలు రాయాలి. అని అన్నారు

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పోలీస్ శాఖ, జీహెచ్ఎంసీ అధికారులు..



జూబ్లీహిల్స్ నవంబర్ 17 జన తెలంగాణ

జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ గారి జన్మదినాన్ని పురస్కరించుకొని జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని పోలీస్ శాఖకు చెందిన అధికారులు, జీహెచ్ఎంసీ అధికారులు ఎమ్మెల్యే గారిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారికి ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని, ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.
అధికారులు తనపై చూపిన అభిమానానికి, ఆత్మీయ శుభాకాంక్షలకు ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ కృతజ్ఞతలు తెలియజేశారు.

కూకట్‌పల్లిలో ప్రజా పాలనకు మరో ముందడుగు.. 4,092 మందికి కొత్త పెన్షన్లు!

రేవంత్ రెడ్డి గారి ప్రజా ప్రభుత్వంలో అర్హులకు సంక్షేమ ఫలాలు.. బండి రమేష్ గారి నాయకత్వంలో కూకట్‌పల్లి ప్రజలకు భరోసా!



కూకట్పల్లి నవంబర్ 17 జన తెలంగాణ

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతోందని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందించే దిశగా చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.
ఈ క్రమంలో కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో కొత్తగా 4,092 మంది లబ్ధిదారులు పెన్షన్లకు ఎంపిక కావడం విశేషమని తెలిపారు. మున్సిపల్ సర్కిళ్ల వారీగా ఎంపికైన వారి వివరాలు ఇలా ఉన్నాయి.
మున్సిపల్ సర్కిళ్ల వారీగా కొత్త పెన్షన్ల ఎంపిక:
- కూకట్‌పల్లి సర్కిల్ -- 705 మంది
- మూసాపేట సర్కిల్ -- 2,179 మంది
- ఓల్డ్ బోయిన్‌పల్లి సర్కిల్ -- 1,208 మంది
మొత్తం -- 4,092 మంది.
వృద్ధులు, దివ్యాంగులు, వితంతువులు తదితర అర్హులైన నిరుపేద కుటుంబాలకు పెన్షన్ అందించడం ద్వారా వారి జీవనానికి ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ సంక్షేమ లక్ష్యమని పేర్కొన్నారు.
అదేవిధంగా అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డుల మంజూరు, కొత్త రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయడం వంటి అంశాలకు కూడా ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు.
ఈ సందర్భంగా టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ మాట్లాడుతూ.. తన నాయకత్వంలో నియోజకవర్గ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా నిరంతరం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.
రాజకీయాలకు అతీతంగా అర్హులైన పేదలకు సంక్షేమ ఫలాలు అందినప్పుడే ప్రజా పాలనకు నిజమైన అర్థం చేకూరుతుందని బండి రమేష్ అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, వారి జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంకల్పమని తెలిపారు.

మండల కేంద్రాల ల్లో ఆతుకూరి మొల్లమాంబ విగ్రహాల ఏర్పాటుకు మంత్రి జూపల్లికి వినతి..

- పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల కుమ్మర సంఘం నాయకుల అభ్యర్థన...
- మొల్లమాంబకు గౌరవం.. కుమ్మర కుటుంబాలకు భరోసా కల్పించాలి..
- కుమ్మరి సంప్రదాయ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ ప్రోత్సాహం చూపాలి..
- కుమ్మర మట్టి నిల్వ చేసుకునేందుకు ప్రత్యేక స్థలాల కేటాయించాలి..
- కుమ్మర కుటుంబాలకు ఆర్థిక చేయూత, సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలి..
- విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో కుమ్మర యువతకు ప్రత్యేక ప్రోత్సాహం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలి..





తెలుగు సాహిత్య రంగంలో తనదైన రచనా శైలితో చిరస్థాయిగా నిలిచిన మహాకవయిత్రి ఆతుకూరి మొల్లమాంబకు తగిన గుర్తింపు, సముచిత గౌరవం కల్పించే దిశగా ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం నాయకులు విజ్ఞప్తి మేరకు,వనపర్తి జిల్లా ప్రతి మండల కేంద్రంలో మొల్లమాంబ విగ్రహాలను ఏర్పాటు చేసి, ఆమె సాహిత్య వైభవాన్ని భావితరాలకు పరిచయం చేయాలని కోరారు. అదే విధంగా కుమ్మర సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అండగా నిలవాలని అభ్యర్థించారు.మంగళవారం వీపనగండ్ల మండల కేంద్రంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును తెలంగాణ రాష్ట్ర కుమ్మర సంఘం (ఽ=ఖూ) వనపర్తి జిల్లా పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండల కుమ్మర కమిటీ నాయకులు ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి తమ సమస్యలు, అభ్యర్థనలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వనపర్తి జిల్లా కుమ్మర సంఘం అధ్యక్షుడు రాములు,గౌరవ అధ్యక్షుడు సూర్యవంశం వెంకటస్వామి మాట్లాడుతూ.. ఆతుకూరి మొల్లమాంబ తెలుగు సాహిత్యానికి అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.సరళమైన, సులభమైన తెలుగు భాషలో రామాయణాన్ని రచించి సామాన్య ప్రజలకు సైతం సాహిత్య మాధుర్యాన్ని చేరువ చేసిన గొప్ప కవయిత్రి అని వివరించారు. అటువంటి మహనీయురాలి చరిత్ర, సాహిత్య ప్రతిభ అందరికీ తెలిసేలా మండల కేంద్రాల్లో ఆమె విగ్రహాలను ఏర్పాటు చేయడం ఎంతో సముచితమని పేర్కొన్నారు. ఇందుకు ప్రభుత్వం అవసరమైన సహకారం అందించాలని మంత్రిని కోరారు.అలాగే తరతరాలుగా సంప్రదాయ కుమ్మర వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న కుటుంబాలకు ప్రభుత్వ ప్రోత్సాహం ఎంతో అవసరమని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా వృత్తిదారులు తమ ఉపాధిని మెరుగుపరుచుకునేందుకు ఆధునిక పనిముట్లు, విద్యుత్‌తో పనిచేసే కుండల తయారీ చక్రాలను అందించాలని విజ్ఞప్తి చేశారు. మట్టి నిల్వ చేసుకునేందుకు అనువైన స్థలాలను కేటాయించడంతో పాటు కుమ్మర కుటుంబాలకు ప్రత్యేక ఆర్థిక సహాయం, సబ్సిడీ రుణాలు అందించి వారి జీవన ప్రమాణాలు మెరుగుపడేలా చూడాలని కోరారు.కుమ్మర సామాజిక వర్గానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో తగిన ప్రాధాన్యత కల్పించాలని, విద్య, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో యువతకు మరిన్ని అవకాశాలు అందించాలని సూచించారు. సంప్రదాయ వృత్తిని ఆధునిక పద్ధతులతో అభివృద్ధి చేసుకునేందుకు అవసరమైన శిక్షణ, ఆర్థిక చేయూత అందిస్తే అనేక కుటుంబాలకు స్థిరమైన ఉపాధి లభిస్తుందని వివరించారు. అంతేకాకుండా కుమ్మర సంఘాల అభివృద్ధికి, సామాజిక భవనాల నిర్మాణానికి ప్రభుత్వ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.ఆతుకూరి మొల్లమాంబ మన సామాజిక వర్గానికి గర్వకారణమని, ఆమెకు తగిన గుర్తింపు లభించడం ద్వారా సమాజంలో స్ఫూర్తి, సాంస్కృతిక చైతన్యం మరింత పెరుగుతుందని నాయకులు పేర్కొన్నారు. మొల్లమాంబ విగ్రహాల ఏర్పాటు, కుమ్మర వృత్తి పరిరక్షణ, సామాజిక వర్గ అభ్యున్నతి అంశాలను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి జూపల్లి కృష్ణారావును కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు, పానగల్, వీపనగండ్ల, చిన్నంబావి మండలాల కుమ్మర సంఘం నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన కుమ్మర సామాజిక వర్గ ప్రతినిధులు పాల్గొన్నారు

చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే టి.ఆర్.ఆర్

పరిగి : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆసరా పెన్షన్లను అర్హులైన పేదలకు ఆర్థికంగా భరోసా కల్పించడానికి ప్రభుత్వం కొత్తగా మంజూరు చేసిన చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమం మంగళవారం కే.ఏ.ఆర్ ఫంక్షన్ హాల్ లో పింఛన్ల పత్రాలను,పంపిణీ చేసిన పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనారిటీలకు సబ్సిడీపై టైలరింగ్ మిషన్ల ను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ...గతంలో కాకుండా కొత్త పథకం ద్వారా పరిగి పట్టణానికి చెందిన 297 మంది,పరిగి మండలానికి చెందిన 486 మంది లబ్ధిదారులకు పింఛన్ల మంజూరు చేయడం జరిగిందని అన్నారు.ప్రతి నెల 21 లక్ష 89 వేల పేమెంట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.నియోజకవర్గంలో ఇంత పెద్ద ఎత్తున పథకాలు అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు అన్నారు.ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.పరిగి నియోజకవర్గంలో గత ప్రభుత్వం ఒక్క ఇందిరమ్మ ఇల్లు కూడా నిర్మించలేదని, గత సంవత్సరంలో 3500 ఇందిరమ్మ ఇల్లు, ఇప్పుడు 2500 ఇల్లు కట్టించింది అని అన్నారు.ఇంకా రాబోయే రెండు సంవత్సరాలలో 4000 ఇందిరమ్మ ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. నూతన పెన్షన్ పత్రాలు పొందిన లబ్ధిదారులందరికీ ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా నవంబర్ 19వ తేదీ సాయంత్రం లోపు నేరుగా వారు బ్యాంకు ఖాతాలో పెన్షన్ డబ్బులు జమవుతాయని అన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పార్థసారథి పంతులు,మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్,వైస్ చైర్మన్ హనుమంతు కమల్, మున్సిపల్ కమిషనర్ కే. మల్లేష్,తాసిల్దార్ వెంకటేశ్వరి,పరిగి ఎంపీడీవో,పట్టణ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు వెంకట్ రాములు ,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్, కౌన్సిలర్లు ఆరిఫ్ పటేల్, యూసుఫ్,ఎజాస్,బాదాం అఖిల శ్రీనివాస్,అక్కమ్మ బాలరాజ్,లక్ష్మి చంద్రయ్య, కోఆప్షన్ సభ్యులు కమల ఆనంద్,అక్బర్ హుసేన్, ఆనం ఆంజనేయులు, పిఎసిఎస్ డైరెక్టర్లు వెంకటేష్,నాగ వర్ధన్, హరిచంద్ర నాయక్, తౌరియా నాయక్,గండు వెంకటేష్,జాఫర్ పల్లి సర్పంచ్ మహేష్, గడిసింగాపూర్ సర్పంచ్ అలవేలు నరసింహులు,గొల్ల మల్లేష్, రాధాకృష్ణారెడ్డి, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

50 ఏళ్ల ప్రస్థానానికి స్వర్ణోత్సవ సంబరాలు

ఎమ్మెల్యే ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్ లకుఆహ్వాన పత్రిక అందజేత

గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించనున్న స్వర్ణోత్సవ వేడుకలకు ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేష్ లను సంఘం ప్రతినిధులు ఘనంగా ఆహ్వానించారు.
ఈ సందర్భంగా పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ మాట్లాడుతూ..గత 50 సంవత్సరాలుగా గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం పద్మశాలి సమాజ ఐక్యత, సంక్షేమం, అభివృద్ధి, సామాజిక చైతన్యం కోసం విశేష కృషి



చేస్తూ ముందుకు సాగుతోందని సంఘం ప్రతినిధులు తెలిపారు.
ఐదు దశాబ్దాల ప్రస్థానాన్ని గుర్తు చేసుకుంటూ నిర్వహిస్తున్న ఈ స్వర్ణోత్సవ వేడుకలు పద్మశాలి సమాజానికి ప్రత్యేక గుర్తింపుగా నిలవనున్నాయని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు, ఉపాధ్యక్షులు శంకర్ గారి నర్సింగరావు, కోశాధికారి ఎలగందుల అంజయ్య, సికింద్రాబాద్ పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు మంద మురళి. మర్వల్లి రవి ముషీరాబాద్ నియోజకవర్గ పద్మశాలి సంఘం అధ్యక్షులు అతినగరం సుదేష్, ముషీరాబాద్ పద్మశాలి ప్రజా సంఘం అధ్యక్షులు తలకొక్కడుల సంజీవ, ప్రధాన కార్యదర్శి పున్న సత్యనారాయణ, ఎయిర్‌టెల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్ వద్ద తల్లీబిడ్డ అదృశ్యం

- ఆందోళనలో కుటుంబ సభ్యులు -- పోలీసుల దర్యాప్తు ప్రారంభం

మెదక్ జిల్లా చేగుంట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక మహిళ తన రెండేళ్ల చిన్నారితో కలిసి అదృశ్యమైన ఘటన కలకలం రేపింది.
వివరాల్లోకి వెళితే.. రాజుపల్లి గ్రామానికి చెందిన బీర్ల అఖిల (22), భర్త నరసింహులు, మంగళవారం (17-11-2026) ఉదయం సుమారు 10:30 గంటల సమయంలో చేగుంట రైల్వే గేట్ సమీపంలోని, చేగుంట పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న బస్టాప్ వద్ద తన రెండేళ్ల కుమార్తె రక్షితతో కలిసి కనిపించకుండా పోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.
అఖిల భర్త బీర్ల నరసింహులు, తండ్రి సత్తయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు చేగుంట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. ఆచూకీ తెలిసిన వాలు పోలీస్ స్టేషన్ ని సంప్రదించగలరు

RN NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక

మాదిగ విద్యార్థుల అభ్యున్నతికి వర్గీకరణను సద్వినియోగం చేసుకోవాలి

•ఎమ్మార్పీఎస్ జిల్లా కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ

సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను ప్రతి మాదిగ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా ఎమ్మార్పీఎస్ కో-ఇన్‌చార్జి తడుగుల విజయ్ మాదిగ పిలుపునిచ్చారు. విద్య ద్వారానే సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రతి విద్యార్థి చదువుతో పాటు పోటీ పరీక్షల్లోనూ ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆయన ఆకాంక్షిం ఎల్కతుర్తి మండల కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎంఎస్ఎఫ్) మండల అధ్యక్షుడు గొల్లమందల చరణ్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి తడుగుల విజయ్ మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో సాగిన సుదీర్ఘ పోరాటం ఫలితంగా సాధించుకున్న హక్కులు, అవకాశాలను ప్రతి మాదిగ విద్యార్థి అందిపుచ్చుకోవాలని సూచించారు. వర్గీకరణ ఫలాలు కేవలం రిజర్వేషన్లకే పరిమితం కాకుండా విద్య, ఉద్యోగ రంగాల్లో మాదిగ విద్యార్థుల అభ్యున్నతికి మార్గం చూపాలని అన్నారు.అందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు, ఉన్నత విద్య, వివిధ పోటీ పరీక్షల్లో



రాణించేలా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని మాదిగ విద్యార్థులకు విద్య పట్ల అవగాహన కల్పించి, వారిని ఉన్నత చదువుల వైపు ప్రోత్సహించడంలో ఎంఎస్ఎఫ్ నాయకులు కీలక పాత్ర పోషించాలని కోరారు. ప్రతి గ్రామంలో విద్యార్థులను సంఘటితం చేస్తూ నూతన ఎంఎస్ఎఫ్ కమిటీలను ఏర్పాటు చేయాలని పిలుపునిచ్చారు.అదేవిధంగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎంఎస్ఎఫ్‌ను క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందన్నారు.గ్రామ స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలను దాటి జాతీయ స్థాయి వరకు పటిష్టమైన కమిటీ నిర్మాణం చేపట్టాలని సూచించారు.విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, వారికి విద్యా, ఉద్యోగ అవకాశాలపై అవగాహన కల్పిస్తూ ఎంఎస్ఎఫ్‌ను బలమైన విద్యార్థి ఉద్యమ శక్తిగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు.ఈ నెల 26వ తేదీన హనుమకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఎంఎస్ఎఫ్ నూతన జిల్లా కమిటీ ఏర్పాటు కార్యక్రమానికి ఎల్కతుర్తి మండలంలోని విద్యార్థులు, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తడుగుల విజయ్ మాదిగ కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు అడ్డూరి అనిల్ మాదిగ, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు కొయ్యడ రాజేందర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ మండల కార్యదర్శి చిలుమల వినోద్ మాదిగ, మండల సీనియర్ నాయకులు అడ్డూరి నవీన్ మాదిగ, బొంకూరి వంశీ మాదిగ, ఇంద్రనగర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమీండ్ల ప్రవీణ్ మాదిగ, గోపాల్‌పూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు నమీండ్ల నరేష్ మాదిగ, కొత్తులనడుమ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎర్రోళ్ల అనిల్ మాదిగ, చింతలపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు శనిగరం వంశీ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు అల్లకొండ బాలస్వామి మాదిగ, అడ్డూరి సుధాకర్ మాదిగ, దామెర ఎమ్మార్పీఎస్ నాయకుడు కృష్ణంరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టిఐ చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి:- డా. కొర్ర కిషన్ నాయక్

నల్లగొండ జిల్లా గుండ్లపల్లి డిండి మండలంలోని నగర దుబ్బ తండా కు చెందిన ఆర్టిఐ యాక్టివిస్ట్ సొసైటీ రాష్ట్ర అధ్యక్షులు డా.కొర్ర కిషన్ నాయక్ ఇటీవల నల్లగొండ జిల్లా ఆర్టిఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మంగళవారం దేవరకొండ పట్టణంలోని స్థానిక ఐబీ వసతి గృహంలో సమాచార హక్కు ప్రచార్ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేష్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రమేష్ నాయక్,డిండి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇస్లావత్ రమేష్ నాయక్ కలిసి కొర్ర కిషన్ నాయక్ ను ఘనంగా సన్మానించి,శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొర్ర కిషన్ నాయక్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం--2005 పై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొందించేందుకు రూపొందించిన కీలకమైన చట్టమని గుర్తు చేశారు. ప్రభుత్వ కార్యాలయాల నుంచి ప్రజలకు అవసరమైన సమాచారాన్ని



చట్టబద్ధంగా పొందేందుకు ఈ చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో సమాచార హక్కు చట్ట నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులను కోరారు.ఆర్టీఐ చట్టంలోని సెక్షన్ 4(1)(బి) ప్రకారం ప్రభుత్వ శాఖలు,కార్యాలయాలకు సంబంధించిన ప్రజా ప్రయోజన సమాచారాన్ని స్వచ్ఛందంగా వెల్లడించాలని,సంబంధిత సమాచారాన్ని నోటీసు బోర్డులు,అధికారిక వెబ్‌సైట్ల ద్వారా ప్రజలకు అందుబాటులో ఉంచాలని సూచించారు.దీనివల్ల ప్రజలు చిన్నచిన్న సమాచార అవసరాల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి తగ్గుతుందని వివరించారు.
సమాచార హక్కు చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేయడం ద్వారా ప్రభుత్వ పాలనలో పారదర్శకత పెరగడంతో పాటు అవినీతిని అరికట్టేందుకు,ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం పెంపొందించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అధికారులు చట్టంలోని నిబంధనలను బాధ్యతాయుతంగా పాటిస్తూ ప్రజలకు సకాలంలో సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి.. నిరుపేద కుటుంబంలో తీరని విషాదం

•కొడుకును కోల్పోయి కన్నీరుమున్నీరవుతున్న తల్లి

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన పానుగంటి వినయ్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో నిరుపేద కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. కుటుంబానికి అండగా ఉంటాడనుకున్న ఒక్కగానొక్క కొడుకు అకాల మరణంతో తల్లి గుండెలవిసేలా రోదిస్తోంది.ఈ ఘటన అనంతసాగర్‌లోని ఎస్సార్ కళాశాల సమీపంలో చోటుచేసుకుంది.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. దండేపల్లి గ్రామానికి చెందిన వినయ్ రెడ్డి కొంతకాలంగా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తున్నాడు.సోమవారం విధులు ముగించుకుని ద్విచక్ర వాహనంపై ఇంటికి తిరిగి వస్తుండగా అనంతసాగర్‌లోని ఎస్సార్ కళాశాల సమీపంలో ఎదురుగా వచ్చిన లారీ బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వినయ్ రెడ్డి పక్కనే ఉన్న కారుపై పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్థానికులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించి ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు.



కష్టాల మధ్య పెంచిన కొడుకు దూరమయ్యాడు..

వినయ్ రెడ్డి కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది.అతని తండ్రి గతంలో కరోనా సమయంలో మృతి చెందగా, తల్లి పానుగంటి అనురాధ కూలి పనులు



చేసుకుంటూ ఎన్నో కష్టాలు పడి కొడుకును పెంచి పెద్ద చేసింది. కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా వినయ్ రెడ్డి పెట్రోల్ బంకులో పనిచేస్తూ తల్లికి చేదోడువాదోడుగా ఉంటున్నాడు. అలాంటి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడటంతో ఆ తల్లికి తీరని శోకం మిగిలింది.ఒక్కగానొక్క కొడుకును కోల్పోయిన అనురాధ రోదనలు గ్రామస్తులను కలచివేశాయి. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న యువకుడు అకాల మరణం చెందడంతో దండేపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లి కన్నీరుమున్నీరుగా విలపిస్తుండటంతో గ్రామస్తులు సైతం కన్నీటి పర్యంతమయ్యారు.

జోరుగా పీడీఎస్ బియ్యం అక్రమ తరలింపు..?

•స్థానికులు సమాచారం ఇచ్చినా స్పందించని అధికారులు..?
•ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన కరువు..!
•వ్యవహారాన్ని "మామూలు"గా తీసుకుంటున్నారా..?

జగిత్యాల పట్టణ పరిధిలోని ఇస్లాంపుర, గాంధీనగర్ ప్రాంతాల్లో పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) బియ్యం అక్రమ నిల్వలు, లోడింగ్ కార్యకలాపాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. పేదలకు ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యం అక్రమ మార్గాల్లో తరలిపోతున్నట్లు స్థానికులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. బియ్యం లోడింగ్ జరుగుతున్న విషయాన్ని సంబంధిత అధికారులకు స్థానికులు పలుమార్లు ఫోన్ ద్వారా తెలియజేసినప్పటికీ, అధికారులు స్పందించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చేయకపోవడానికి కారణమేంటి? సమాచారం అందించినప్పటికీ క్షేత్రస్థాయిలో తనిఖీలు చేపట్టకపోవడం " మామూలు "గా వదిలేశారాప్రజలు అని ప్రశ్నిస్తున్నారు.
ఈ అక్రమ దందా వెనుక ఉన్నది ఎవరు..?
పీడీఎస్ బియ్యం అక్రమ వ్యాపారానికి కొందరి అండదండలు ఉన్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి..అయితే ఈ ఆరోపణల్లో వాస్తవాలేమిటో అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వెల్లడించాల్సిన ఉంది. ప్రభుత్వ పేదల కొరకు చేపట్టిన ఉచిత బియ్యం పంపిణీ పక్కదారి పట్టడానికి గల కారణాలు ఏమిటి.



పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై లేదా...?

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం పక్కదారి పట్టకుండా చూసుకోవలసిన బాధ్యత ఉన్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎందుకు వ్యవహరిస్తున్నారు అసలు దీని వెనుక ఉన్నది ఎవరు? సమాచారం అందించిన ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు..
ఇస్లాంపుర, గాంధీనగర్ ప్రాంతాల్లో పీడీఎస్ బియ్యం లోడింగ్ జరుగుతున్నట్లు వచ్చిన సమాచారంపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు?
స్థానికులు ఫోన్ చేసినా సంబంధిత అధికారులు స్పందించకపోవడానికి కారణమేంటి?
అక్రమ నిల్వలు, తరలింపులపై ఇప్పటివరకు ఎన్ని తనిఖీలు నిర్వహించారు?
ఈ వ్యవహారంలో ఎవరైనా పెద్ద తల ఉందా.. అనే కోణంలో విచారణ చేపడతారా?
పేదలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా కాపాడలేరా.
జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి..!
జిల్లా కలెక్టర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారులు ఈ వ్యవహారంపై ప్రత్యేక దృష్టి సారించి ఇస్లాంపుర, గాంధీనగర్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. అక్రమ బియ్యం నిల్వలు, రవాణా జరుగుతున్నట్లు తేలితే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.
పేదల కడుపు నింపాల్సిన రేషన్ బియ్యం అక్రమ వ్యాపారానికి బలికాకుండా అధికారులు ఇప్పటికైనా మేల్కొని చర్యలు తీసుకుంటారా? లేక ఫిర్యాదులు వచ్చినా పట్టించుకోని పరిస్థితి కొనసాగుతుందా? అనేది వేచి చూడాలి.

ఆదివాసి యువకుడు తెల్లం శరత్ ను హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలి .

అక్రమ నిర్మాణ లాడ్జిలను కూల్చివేయాలి .
ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్తాపక గౌరవ అధ్యక్షులు ముర్ల రమేష్ డిమండ్ .

దివ్య క్షేత్రం భద్రాచలం లో హత్య ఉదంతం చాల బాదాకరం . నిన్న రాత్రి రామాలయం ప్రాంతంలో రూమ్ కోసం లాడ్జి కి వెళ్లిన ఆదివాసి యూవకుడు(తెల్లం శరత్)ని కులం పేరుతొ దూషించి , విచక్షణారహితంగా లాడ్జి యజమాని , సిబ్బంది హత్యచేయడం చాలాబాధాకరం . ప్రశాంతంగా ఉండే భద్రాచలంలో ఈ మధ్యకాలంలో ఇలంటి సంఘటనలు జరగటం భద్రాచలం ఉనికికే ప్రమాదం ఏర్పడు తు0దని,ఆదివాసి చట్టాలకు వ్యతిరేకంగా , నిబందనలు పాటించకుండా విచ్చలవిడిగా నిర్మించిన , నిర్మిస్తున్న లాడ్జిలను కూల్చివేయాలి . ఇంటువంటి సంఘటనలు జరగకుండ అధికారులు చర్యలు తీసుకొవాలి . బాధిత కుటుంబానికి న్యాయం జరిగే వరకు ఆదివాసి కొండరెడ్ల సంఘం వారికి అండగ ఉంటుంది . ఆదివాసి కొండరెడ్ల సంఘం వ్యవస్థాపక గౌరవ అధ్యక్షులు ముర్ల.రమేష్ పేర్కొన్నారు. శ్రీరాముని దివ్య క్షేత్రంలో భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పోలీస్ అధికారులు నేరస్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.



మండల విద్యార్థికి రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపిక.

క్రీడల్లో జానంపేట విద్యార్థి సత్తా చాటాడు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నవంబర్ 16న భద్రాచలం క్రీడా మైదానంలో నిర్వహించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్-17 బాలుర వాలీబాల్ ఎంపిక పోటీల్లో పినపాక మండలం, జానంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థి పూనెం జోసెఫ్ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి కొమరం నాగయ్య, ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయురాలు రాములమ్మ, ఉపాధ్యాయ బృందం, సి ఆర్ బి ముకేష్, గ్రామస్తులు జోసెఫ్‌ను అభినందించారు. రాష్ట్ర స్థాయిలోనూ రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



నెల్లికుదురు మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

బోల్తాపడిన కారు.. ఆరుగురికి తీవ్ర గాయాలు
ఇద్దరి పరిస్థితి విషమం.. క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన స్థానికులు

మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని మునిగలవీడు గ్రామ స్టేజీ సమీపంలో మంగళవారం రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణికులతో వెళ్తున్న కారు అదుపుతప్పి బోల్తా పడటంతో కారులో ప్రయాణిస్తున్న ఆరుగురికి గాయాలయ్యాయి. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం.
వివరాల్లోకి వెళితే.. భద్రాచలం నుంచి కోర్టు పనుల నిమిత్తం వరంగల్‌కు ఆరుగురు





కారులో బయలుదేరారు. ఈ క్రమంలో నెల్లికుదురు మండలం మునిగలవీడు గ్రామ స్టేజీ సమీపంలోకి చేరుకోగానే కారు అకస్మాత్తుగా అదుపుతప్పి బోల్తా పడింది. దీంతో కారులో ఉన్న ఆరుగురు గాయపడ్డారు.
ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని కారులో ఇరుక్కున్న బాధితులను బయటకు తీశారు. అనంతరం క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు మెరుగైన చికిత్స అందిస్తున్నట్లు తెలిసింది.
ఈ ప్రమాదంతో ఆ ప్రాంతంలో కొద్దిసేపు కలకలం నెలకొంది. అయితే కారు బోల్తా పడటానికి గల పూర్తి కారణాలు తెలియాల్సి ఉంది.

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
బుధవారం నవంబర్ 18, 2026



ఒకే సినిమాలో 16 పాత్రల్లో యోగిబాబు.. భార్యాభర్తలుగానూ!

ఇప్పటివరకూ ద్విపాత్రాభినయం, త్రిపాత్రాభినయం చేసిన నటులు, దశావతారాల్లో కనిపించిన హీరోలూ ఉన్నారు. అయితే ఓ హాస్య నటుడు ఒకే సినిమాలో ఏకంగా 16 పాత్రల్లో కనిపించనుండటం విశేషం. తెలుగు ప్రేక్షకులకూ సుపరిచితమైన ఆ తమిళ నటుడే యోగిబాబు 'జైలర్', 'జైలర్ 2' తదితర సినిమాల్లో తన కామెడీ టైమింగ్‌తో కడుపుబ్బా నవ్వించారు యోగిబాబు. ప్రభుదేవా కథానాయకుడిగా తెరకెక్కుతున్న 'మూన్‌వాక్'లో ఆయన 16 పాత్రల్లో నటిస్తున్నట్లు చిత్రబృందం ప్రకటించింది. అయితే వీటిలో మరో సర్‌ప్రైజ్ కూడా ఉంది. అదేంటంటే, యోగిబాబు లేడీ గెటప్‌లో కనిపించనున్నారు. అంతేకాదు, ఆమె భర్త పాత్రనూ ఆయనే పోషిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. చిత్రబృందం తాజాగా పంచుకున్న ఓ పోస్టర్‌తో ఈ ప్రచారం మొదలైంది. ఫ్యామిలీ ఫొటోను తలపిస్తున్న ఆ పోస్టర్‌లో మహిళ పాత్రలో ఉన్న యోగిబాబు సోఫాపై కూర్చొని ఉండగా, తన పక్కనే కూర్చొని భుజంపై చేయి వేసి ఉన్న వ్యక్తి కూడా యోగిబాబే కావడం గమనార్హం. ఇది చూసిన నెటిజన్లు యోగిబాబు మరోసారి వినోదాలు పంచడం ఖాయమని అంటున్నారు.

ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ సంగీతమందించడంతో పాటు ఓ అతిథి పాత్రలో కనిపించబోతున్నట్లు తెలుస్తోంది. ఫ్యామిలీ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాను క్రిస్మస్ కానుకగా డిసెంబరు 24న విడుదల చేయనున్నట్లు చిత్రబృందం ప్రకటించింది.



శూర్పణఖగా ఎలా మారానంటే.. మేకప్ వీడియో పంచుకున్న రకుల్

'రామాయణ'లో రావణుడి సోదరి శూర్పణఖగా కీలక పాత్రలో కనిపించారు రకుల్ ప్రీత్ సింగ్ ఆమె నటనకు ప్రశంసలు వస్తున్నాయి. అయితే శూర్పణఖ పాత్ర మేకప్ కోసం ఎంతో కష్టపడాల్సి వచ్చిందని రకుల్ అన్నారు. పాత్రకు అనుగుణంగా స్కిన్ టోన్‌ను తీర్చిదిద్దడం మొదలుకొని, శిరోజాల అలంకరణ, ఆభరణాలు ధరించడానికి రోజూ నాలుగు గంటలు పట్టేదని ఆమె చెప్పారు. మధ్యలో కొన్ని నిమిషాలు మినహా అంతసేపూ కుర్చీలోనే కూర్చోవాల్సి వచ్చేదన్నారు. తన పాత్ర మేకప్‌నకు సంబంధించిన వీడియోను ఆమె ఈ సందర్భంగా పంచుకున్నారు. ఈ పాత్రకు రూపమిచ్చిన మేకప్ నిపుణులకు, కాస్ట్యూమ్ డిజైనర్లకు ధన్యవాదాలు తెలిపారు.

గ్రామీ అవార్డ్స్.. 'ధురంధర్ 2'కు నిరాశే..



ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గ్రామీ అవార్డులపై ఆశలు పెట్టుకున్న బాలీవుడ్ చిత్రం 'ధురంధర్: ది రివెంజ్'కు నిరాశ ఎదురైంది. ఈ సినిమాకు మ్యూజిక్ విభాగంలో 2027 గ్రామీ అవార్డుల నామినేషన్లలో చోటు దక్కలేదు. ఏకంగా ఎనిమిది ఎంట్రీలను వివిధ విభాగాల్లో పరిశీలనకు పంపించినప్పటికీ.. తుది జాబితాలో ఒక్క పాటకు కూడా స్థానం లభించలేదు.

రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన ఈ స్పై థ్రిల్లర్‌కు శాశ్వత్ సచ్‌దేవ్ సంగీతం అందించారు. సినిమాలోని పాటలు దేశవ్యాప్తంగా మంచి ఆదరణ పొందడంతో అంతర్జాతీయ స్థాయిలోనూ గుర్తింపు వస్తుందని చిత్రబృందం ఆశించింది. ఈ క్రమంలో పలు పాటలను గ్రామీ అవార్డుల కోసం వివిధ విభాగాల్లో సమర్పించింది. అయితే వీటిలో ఏ ఒక్కటీ తుది నామినేషన్లకు అర్హత సాధించలేదు. మరోవైపు భారతీయ సంగీతానికి గ్రామీ నామినేషన్లలో ప్రాతినిధ్యం లభించింది. దేవన్ ఏకాంబరం, సుషా ఆలపించిన తమిళ పాట 'వరువాయి' బెస్ట్ గ్లోబల్ మ్యూజిక్ పెర్ఫార్మెన్స్ విభాగంలో నామినేషన్ దక్కించుకుంది. గ్రామీ చరిత్రలో నామినేషన్ పొందిన తొలి తమిళ పాటగా ఇది గుర్తింపు పొందింది. ఇక 2027 గ్రామీ నామినేషన్లలో బ్రిటిష్ గాయని రే 11 నామినేషన్లతో ముందంజలో నిలిచారు. 69వ గ్రామీ అవార్డుల ప్రదానోత్సవం 2027 ఫిబ్రవరి 7న లాస్ ఏంజెలెస్‌లో జరగనుంది.

'అలియాస్ రుక్మిణి'పై భారీ ఆశలు.. విడుదలకు ముందు శ్రీవారి సన్నిధిలో నితిన్



వరుస ఫ్లాపులతో సతమతమవుతున్న నితిన్ ఈసారి ఎలాగైనా హిట్ కొట్టాలని గట్టి పట్టుదలతో ఉన్నారు. ప్రస్తుతం ఆయన ఆశలన్నీ నాని నిర్మాణంలో తెరకెక్కుతున్న 'అలియాస్ రుక్మిణి'పైనే ఉన్నాయి. డిసెంబర్ 4న సినిమా విడుదల కానుండటంతో తాజాగా చిత్రబృందంతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. స్వామివారి దర్శనం అద్భుతంగా జరిగిందని తెలిపిన నితిన్.. తమ సినిమాను థియేటర్లలో తప్పకుండా చూడాలని అభిమానులను కోరారు. దీంతో 'అలియాస్ రుక్మిణి'తోనైనా నితిన్ బాక్సాఫీస్ వద్ద కమ్‌బ్యాక్ ఇస్తారా? అన్న ఆసక్తి నెలకొంది.

'అలియాస్ రుక్మిణి' ఇంట్రెస్టింగ్ బ్యాక్ డ్రాప్ లో తెరకెక్కుతోంది. ఇందులో నితిన్ కృష్ణ అనే రచయిత పాత్రలో కనిపించనున్నారు. ఆయన రాసే రొమాంటిక్, బోల్డ్ నవలలు మాత్రం భార్య రుక్మిణి పేరుతో ప్రచురితమవుతుంటాయి. దీంతో అసలు రచయిత కృష్ణ అయినప్పటికీ, రుక్మిణి బెస్ట్ సెల్లింగ్ రచయిత్రిగా గుర్తింపు తెచ్చుకుంటుంది. ఇలా భార్య పేరుతో భర్త రచనలు చేయడం వెనుక ఉన్న కారణాలు, వారి మధ్య చోటుచేసుకునే ఆసక్తికర పరిణామాల చుట్టూ సినిమా కథ సాగనున్నట్లు ద్వారా తెలుస్తోంది.

ఇక ఈ చిత్రంలో అఫియా సయ్యద్ రుక్మిణి పాత్రలో నటిస్తున్నారు. ప్రేమ, కామెడీ, భార్యాభర్తల మధ్య భావోద్వేగాలు, ఆసక్తికరమైన మలుపులతో దర్శకుడు మురళీ కాంత్ దేవసోత్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్, 'రుక్కు రుక్కు రుక్మిణి' పాటకు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు పెరిగాయి. నాని సమర్పణలో దీప్తి గంటా నిర్మిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది.

నితిన్‌కు హిట్ తప్పనిసరి..

వరుస విజయాలతో కెరీర్ ప్రారంభించిన నితిన్‌కు ఇటీవల కాలంలో ఆశించిన హిట్స్ దక్కడం లేదు. 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్', 'మాచర్ల నియోజకవర్గం', 'రాబిన్‌హుడ్', 'తమ్ముడు' వంటి సినిమాలు నిరాశపరిచాయి. దీంతో తదుపరి చిత్రాల విషయంలో నితిన్ ఆచితూచి అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది. బలమైన కథ, మంచి ఎంటర్‌టైన్‌మెంట్ ఉన్న సినిమాలకే ప్రాధాన్యత ఇస్తూ, బడ్జెట్ విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటున్నారట. ఈ

మాకు ఇది ప్రత్యేక సందర్భం.. ఒకేరోజు సినిమాల రిలీజ్‌పై దుల్కర్

మలయాళ నటుడు దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా నటించిన తెలుగు చిత్రం 'ఆకాశంలో ఒక తార'. ఈ నెల 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే అదే రోజు దుల్కర్ తండ్రి మమ్ముట్టి , ధనుష్ ప్రధాన పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'ఓఎం: చాప్టర్ 1' కూడా విడుదల కానుంది. 'ఆకాశంలో ఒక తార' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో దుల్కర్ మాట్లాడారు.

"ఒకే ఇంట్లో ఇద్దరు మలయాళ నటులు ఉండటం, ఒకరి తెలుగు సినిమా.. మరొకరి తమిళ చిత్రం ఒకే రోజు విడుదల కావడం ఆనందంగా ఉంది. మా ఇద్దరికీ ఇది ప్రత్యేకమైన సందర్భం. మా అమ్మ ఎక్కువగా నా



సినిమాకే మద్దతు ఇస్తుంది. ఇన్నేళ్లుగా నటిస్తున్నా నాన్న సినిమాల గురించి ఆమె ఎప్పుడూ అడగలేదు. నాన్నకి కూడా నా సినిమానే ముఖ్యం. ఆయనకు నేను పెద్ద అభిమానిని. ముఖ్యంగా 'సియా' ఎంట్రీ పాట నాకు చాలా ఇష్టం. తెరపై నాన్నని ప్రత్యేకంగా చూపించిన ప్రతీసారి ఎంతో సంతోషిస్తా" అని తెలిపారు.

వాళ్ల రాకతో ఇంటి వాతావరణమే మారిపోయింది.. కోడళ్లపై అమల ప్రశంసలు

ఇక, రాజ్‌కుమార్ పెరియసామి దర్శకత్వంలో తెరకెక్కిన యాక్షన్ థ్రిల్లర్ 'ఓఎం' ఎర్రచందనం స్మగ్లింగ్ నేపథ్యంలో ఈ చిత్రం రూపొందింది. ఇందులో ధనుష్, మమ్ముట్టి ప్రధాన పాత్రలు పోషించగా.. సాయిపల్లవి, శ్రీలీల, నసీరుద్దీన్ షా కీలక పాత్రల్లో కనిపించనున్నారు.

అలాగే, పవన్ సాదినేని దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'ఆకాశంలో ఒక తార' ఇందులో దుల్కర్, సాత్విక వీరవల్లి జంటగా నటించగా.. వ్రు తిహాసన్, రుహానీ శర్మ కీలక పాత్రలు

డైనమిక్ హీరో శ్రీరామ్ "రామభద్రుడు" సినిమా హైదరాబాద్ ఆడిషన్స్ సూపర్ సక్సెస్, ఈ నెల 28, 29 తేదీల్లో నెల్లూరులో జరగనున్న ఆడిషన్స్

రెండు లక్షల మందితో పాట్నాలో అత్యంత భారీ ఎత్తున నిర్మించిన 'పుష్ప 2' పాట్నా కార్యక్రమానికి రెండేళ్లు.. 2.6 లక్షల మంది ఆన్‌లైన్ వీక్షకులతో సరికొత్త మైలురాయి

జన తెలంగాణ సినిమా

2 లక్షలకు పైగా ప్రజలు హాజరవడం, 2.6 లక్షల మంది యూట్యూబ్ వీక్షకులు ఏకకాలంలో వీక్షించడంతో, భారతీయ సినిమా చరిత్రలో అపూర్వమైన దృశ్యంగా నిలిచిన 'పుష్ప 2' ట్రైలర్ విడుదల కార్యక్రమం రెండు సంవత్సరాల క్రితం 2024 నవంబర్ 17న, భారతదేశంలో సినిమా ప్రచార కార్యక్రమాల స్థాయిని పునర్నిర్వచించిన ఒక అద్భుతమైన సినిమా దృశ్యానికి పాట్నా సాక్ష్యంగా నిలిచింది. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన 'పుష్ప 2: ది రూల్' ట్రైలర్ విడుదల కార్యక్రమం 2 లక్షలకు పైగా ప్రజలు అపూర్వంగా హాజరై ఒక చారిత్రాత్మక వేడుకగా మారింది. ఈ కార్యక్రమానికి మరో విశేషమైన మైలురాయిగా ట్రైలర్ విడుదల కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం యూట్యూబ్‌లో అసాధారణంగా 2.6 లక్షల మంది ఏకకాల వీక్షకులను నమోదు చేసింది. ఇది ఒక భారతీయ సినిమా కార్యక్రమానికి నమోదైన అత్యధిక ప్రత్యక్ష వీక్షకుల సంఖ్యగా నిలిచింది.ప్రత్యక్షంగానూ, డిజిటల్‌గానూ ఈ కార్యక్రమం అసాధారణ స్థాయిలో జరిగింది. తమ అభిమాన హీరోని ఒక్కసారి చూడటానికి వేలాది మంది అభిమానులు వేదిక వద్దకు, చుట్టుపక్కల ప్రాంతాలకు పోటెత్తగా, లక్షలాది మంది ఆన్‌లైన్‌లో ఈ వేడుకలను వీక్షించారు.ఈ అద్భుతమైన స్పందనకు సెంటరాఫ్ అట్రాక్షన్ అల్లు అర్జున్. ఆయనకి గ్లోబల్ ఇమేజ్, హద్దుల్లేని అభిమానం వల్లే ఇదంతా సాధ్యమైంది. పాట్నాలో లభించిన ఈ అఖండ స్పందన, ఆయనకున్న అపారమైన పాన్-ఇండియా స్టార్‌డమ్‌ను, పుష్ప ఫ్రాంచైజీకి లభించిన అపూర్వమైన ఆదరణను ప్రతిబింబించింది.ఒక సినిమా ట్రైలర్ విడుదల కార్యక్రమంగా ప్రారంభమైనది కాస్తా.. ఒక భారీ బహిరంగ వేడుకగా రూపుదిద్దుకుంది. జనసమూహాన్ని సమీకరించడం, డిజిటల్ వీక్షణలు, ప్రేక్షకుల భాగస్వామ్యం వంటి విషయాలలో భారతీయ సినిమా కార్యక్రమాలకు ఇది ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది.

రెండు సంవత్సరాల తర్వాత కూడా పాట్నాలో జరిగిన ఈ కార్యక్రమం 'పుష్ప 2: ది రూల్' ప్రయాణంలో ఒక కీలకమైన ఘట్టంగా, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ క్రేజ్‌కి నిదర్శనంగా నిలిచింది.



"యంగ్ అండ్ డైనమిక్", "మా రాముడు అందరివాడు" వంటి పలు హిట్ చిత్రాల్లో హీరోగా నటించిన డైనమిక్ హీరో శ్రీరామ్ నటిస్తున్న కొత్త సినిమా "రామభద్రుడు". శ్రీరామ్ హీరోగా నటిస్తున్న ఈ 14వ సినిమా నుంచి ప్రతిభ గల కొత్త నటీనటులకు ఆహ్వానం పలుకుతూ కాస్టింగ్ కాల్ అనౌన్స్ చేశారు. ఈ ఆడిషన్స్ కు భారీ స్పందన లభించింది. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఔత్సాహిక నటీనటులు దాదాపు 500 మంది ఈ ఆడిషన్స్ లో పాల్గొన్నారు. వీరిలో సెలెక్ట్ అయిన వారితో దర్శక నిర్మాతలు అగ్రిమెంట్స్ కూడా చేసుకున్నారు. ఇక నెల్లూరులో ఈ సినిమా ఆడిషన్స్ నిర్వహించబోతున్నారు. ఈ నెల 28, 29 తేదీల్లో అభిరామ్ హోటల్ లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆడిషన్స్ నిర్వహిస్తున్నట్లు హీరో శ్రీరామ్ తెలిపారు. ఆసక్తి గల నటీనటులు మీ పోర్ట్ ఫోలియా, వీడియోస్ ను 9347209006, 9849680717 నెంబర్స్ కు వాట్సాప్ చేయవచ్చు లేదా ంతీఱతీుఎబశ్రీబజూ1991ఏస్త్రఖుఱశ్రీ.ఽశీఏ మెయిల్ చేయవచ్చు. లోకల్ టాలెంట్ కు తమ సినిమాలో మంచి అవకాశం ఇస్తామని ఈ సందర్భంగా హీరో శ్రీరామ్ పేర్కొన్నారు.త్వరలోనే ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ స్టార్ట్ కానుంది. ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ నెల్లూరులో చేయబోతున్నారు. "రామభద్రుడు" చిత్రానికి మహేష్ భాగ్యరాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాను దుర్గా వరప్రసాద్ నిర్మిస్తుండగా సుందర్ రాజ్ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. తనికెళ్ల భరణి, అజయ్ ఘోష్, గోల్డ్ రెడ్డి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

నటీనటులు – తనికెళ్ల భరణి, నాగ మహేష్, సమ్మెట గాంధీ, చిత్రం శీను, చిట్టిబాబు, సుమన్ శెట్టి, జబర్దస్త్ అప్పారావు, గడ్డం నవీన్, క్రాంతి, తదితరులు

టెక్నీషియన్స్

ప్రొడక్షన్ మేనేజర్ – రాహుల్ యాదవ

కో డైరెక్టర్స్ – రవీందర్ రెడ్డి

అసిస్టెంట్ డైరెక్టర్ – మనోహర్

మ్యూజిక్ – బొల్లా వెంకటేష్

కో ప్రొడ్యూసర్ – సుందర్ రాజ్

ప్రొడ్యూసర్ – దుర్గా వరప్రసాద్

డైరెక్టర్ –మహేష్ భాగ్యరాజ్

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775